72వ గణతంత్ర దినోత్సవ చిత్ర మాలిక
పేజీ 17 నుండి 20 వరకు

సంపుటి 1, సంచిక 15
ఫిబ్రవరి 01-15, 2021
ఉచిత పంపిణీ కోసం

# న్యూ ఇండియా సమాచార్




## కొవిడ్-19పై విజయానికి సన్నద్ధం

**కొవిడ్ వ్యాక్సిన్:** స్వయం సమృద్ధ భారత్ చెరగని గుర్తింపైన, దేశీయంగా తయారైన వ్యాక్సిన్ ను మొట్టమొదట ఢిల్లీలో ముందు వరుస పోరాట యోధుడు మనీశ్ కుమార్ శర్మకు ఇచ్చారు.

# ప్రపంచ రేడియో దినోత్సవం

ప్రపంచం ఫిబ్రవరి 13వ తేదీన ప్రపంచ రేడియో దినోత్సవాన్ని నిర్వహించుకుంటోంది. ఈ ఏడాది థీమ్ పరిణామక్రమం, నవకల్పన, అనుసంధానత. ప్రధానమంత్రి నరేంద్రమోదీ "మన్ కీ బాత్" అనే రేడియో కార్యక్రమం ప్రజలతో తన బంధాన్ని రేడియో మరింత పటిష్ఠం చేయడం తాను మరిచిపోలేని ప్రత్యేక అనుభవమని చెప్పారు.






> సృజనాత్మకత, అంకితభావంతో ప్రపంచ రేడియో రంగంలో పని చేస్తున్న అందరికీ నా అభివాదం. మాకు సమాచారం, వినోదం అందిస్తున్నందుకు ధన్యవాదాలు.
>
> - ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

న్యూ ఇండియా
# సమాచార్

సంపుటి 1, సంచిక 15 ఫిబ్రవరి 1-15, 2021

**సంపాదకుడు**
కె.ఎస్. ధత్వాలియా, పిడిజి, పిఐబి, న్యూఢిల్లీ

**కన్సల్టింగ్ ఎడిటర్**
వినోద్ కుమార్
సంతోష్ కుమార్

**డిజైనర్**
రవీంద్ర కుమార్ శర్మ

**ముద్రణ, ప్రచురణ**
సత్యేంద్ర ప్రకాష్, డిజి, బిఒసి
తరపున బ్యూరో ఆఫ్ ఔట్ రీచ్ & కమ్యూనికేషన్స్

**Printed at**
**Infinity Advertising services Pvt.Ltd.**
**FBD-One Corporate Park, 10th floor,**
**New Delhi-Faridabad border, NH-1,**
**Faridabad-121003**

**ప్రచురించిన వారు** బ్యూరో ఆఫ్ ఔట్ రీచ్ & కమ్యూనికేషన్, రెండో అంతస్తు, సూచనా భవన్, న్యూఢిల్లీ -110003

NEW INDIA SAMACHAR

ఆర్ఎన్ఐ దరఖాస్తు నంబర్ : DELTEL/2020/78829

response-nis@pib.gov.in

## లోపలి పేజీల్లో

| | | |
|---|---|---|
| 1 | సంపాదకీయం | పేజీ 02 |
| 2 | మెయిల్ బాక్స్ | పేజీ 03 |
| 3 | సంక్షిప్త వార్తలు | పేజీ 04-05 |
| 4 | ముఖపత్ర కథనం | పేజీ 06-12 |
| 5 | ఇంటర్వ్యూ | పేజీ 13-14 |
| 6 | తేలికపాటి ఇళ్ల నిర్మాణ ప్రాజెక్టులు | పేజీ 15 -16 |
| 7 | గణతంత్ర దినోత్సవం | పేజీ 17-20 |
| 8 | సమైక్య భారత్ | పేజీ 21-23 |
| 9 | జాతీయ యువజన దినోత్సవం | పేజీ 24-26 |
| 10 | నవకల్పన | పేజీ 27 |
| 11 | వందే భారత్ ఎక్స్ ప్రెస్ | పేజీ 28-30 |
| 12 | మంత్రిమండలి నిర్ణయాలు | పేజీ 31 |
| 13 | ప్రవాస భారతీయ దినోత్సవం | పేజీ 32-34 |
| 14 | వ్యక్తిత్వం | పేజీ 35 |
| 15 | సానుకూల దృక్పథం | పేజీ 36 |

# సంపాదకీయం

సాదర నమస్కారం,

భారతదేశం ప్రస్తుతం కొవిడ్-19పై నిర్ణయాత్మక పోరాటంలో గెలుపు అంచుపై ఉంది. సంక్షోభాన్ని అవకాశంగా మలుచుకున్న ఒక స్వర్ణ ఘట్టంగా 2021 జనవరి చరిత్రలో శాశ్వత స్థానం లిఖించబోతోంది. ప్రపంచంలోని ఏ దేశంలోని ప్రభుత్వం ఒకేసారి ఇంత భారీ ఎత్తున వ్యాక్సినేషన్ ప్రక్రియ చేపట్టని అసాధారణ స్థితి ఇది. తొలి దశలో కొవిడ్ పై ముందువరుసలో ఉండి పోరాడుతున్న సిబ్బందికి, ఇన్ఫెక్షన్ల బారిన పడే ముప్పు అధికంగా ఎదుర్కొంటున్న ప్రజలు మూడు కోట్ల మందికి ఉచితంగా వ్యాక్సినేషన్ ఇస్తున్నారు.

ఇంత తక్కువ సమయంలో ఈ కలను వాస్తవం చేసిన, వ్యాక్సిన్ అభివృద్ధిలో పాలు పంచుకున్న శాస్త్రవేత్తలు, వైద్యులు, ముందువరుసలో ఉండి పోరాడుతున్న ఆరోగ్య సంరక్షణ సిబ్బంది, వ్యాక్సిన్ల పంపిణీలో భాగస్వాములవుతున్న అందరికీ అభినందనలు. భారతీయ శాస్త్రవేత్తలు కేవలం 10 నెలల వ్యవధిలో దేశీయంగా వ్యాక్సిన్ అభివృద్ధిని పూర్తి చేశారు. స్వయం సమృద్ధికి భారతదేశం కట్టుబాటును ఇది నిరూపించడమే కాదు, ఒక లక్ష్యం కోసం కూటమిగా ఏర్పడిన దేశాల్లో భారత్ ను కొత్త శిఖరాలపై నిలుపుతుంది. రెండు దేశీయ వ్యాక్సిన్లు టీమ్ ఇండియా విజయగాథకు నిదర్శనాలు. ఈ వ్యాక్సిన్ల అభివృద్ధి, భవిష్యత్ కథనమే 'న్యూ ఇండియా సమాచార్' తాజా ఇష్యూలో కవర్ పేజీ కథనం.

తనను ఆపగల శక్తి ఏదీ లేదన్నదే ప్రపంచానికి భారతదేశం బిగ్గరగా, స్పష్టంగా ఇచ్చే సందేశం. జాతీయ యువజనోత్సవం నిర్వహించుకుంటున్న సందర్భంగా స్వామి వివేకానందను, జయంతి సందర్భంగా ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్ ను ఈ ఇష్యూ గుర్తు చేసుకుంటోంది. ఇతర రెగ్యులర్ ఫీచర్లతో పాటు ఈ ఇష్యూలో ప్రవాస భారతీయ దివస్, లైట్ హౌస్ ప్రాజెక్టుల గురించి కథనాలున్నాయి.

మీ అమూల్యమైన అభిప్రాయాలు, సూచనలు నిరంతరం తెలియచేస్తూ ఉండండి.


మీ సలహాలు, సూచనలు మాకు తెలియజేయండి. :

చిరునామా : బ్యూరో ఆఫ్ అవుట్ రీచ్ అండ్ కమ్యూనికేషన్,

రెండవ అంతస్తు, సూచనా భవన్, న్యూఢిల్లీ -110003


e-mail : response-nis@pib.gov.in

మీ అందరి ఆశీస్సులతో



(కె.ఎస్. ధత్వాలియా)

# మెయిల్ బాక్స్




మీ అద్భుతమైన సేవకు ధన్యవాదాలు. న్యూ ఇండియా సమాచార్ సంచిక కోసం మీ వార్తా సేకరణ, మీ కవరేజిని నేను ఎంతో ఇష్టపడుతున్నాను. ఈ పత్రికకు ''న్యూ ఇండియా సమాచార్'' బదులు ''నయా భారత్ సమాచార్'' అని పేరు మార్చే అవకాశం ఉన్నదేమో చూడాలని నేను కోరుతున్నాను.

ధన్యవాదాలు,

హిమాంశు

himanshuchauhan4@gmail.com

న్యూ ఇండియా సమాచార్ పంపినందుకు ధన్యవాదాలు. భారత సమాజం గురించి ఎంతో విలువైన సమాచారం ఇందులో అందించారు. భారత ప్రభుత్వానికి చెందిన ఎంఐబి నుంచి మరింత సమాచారం మాకు అందుతుందని ఆశిస్తున్నాను.

వందనాలు,

ప్రొఫెసర్ భర్తేందు కె. సింగ్

కో ఆర్డినేటర్, ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్

బనారస్ హిందూ యూనివర్సిటీ

వారణాసి 221005

coordiqacbhu@gmail.com

ప్రభుత్వం కొత్తగా ప్రారంభించిన కార్యక్రమాలు, విధానాలు, వాటి అమలు తీరును సామాన్య ప్రజలు సవివరంగా తెలుసుకునేందుకు ఉపయోగపడే సమాచారం ఇందులో ఉంది. స్థానిక భాషల్లో అందుబాటులో ఉంచడం దీని మరో ప్రత్యేకత. అందరికీ ఉపయోగకరమైన పత్రికగా న్యూ ఇండియా సమాచార్ రూపొందిస్తున్న ఎంఐబి కృషిని నేను ప్రశంసిస్తున్నాను. ఎలాంటి గందరగోళం చేయకుండా ఎంతో విలువైన సమాచారం అందిస్తున్న ఈ పత్రికకు ప్రశంసలు!

మీకు శుభాకాంక్షలు,

మందర్ దహకే

mandar792@gmail.com

చక్కని డిజైనింగ్ తో కూడిన, సమాచారం పుష్కలంగా ఉన్న పత్రిక న్యూ ఇండియా సమాచార్. పాఠకులు చదువుకునేందుకు ఇది చక్కగా ఉంది. హిస్టరీ విద్యార్థిగా గత కాలపు సామాజిక, ఆర్థిక, రాజకీయ స్థితిగతుల ప్రాధాన్యం ఏమిటో నాకు బాగా తెలుసు. రాబోయే కాలంలో గతం గురించి కచ్చితంగా తెలుసుకుని, అవగాహన చేసుకునేందుకు ఈ పత్రిక ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఈ పత్రిక పంపేందుకు నన్ను ఎంపిక చేసుకున్నందుకు ధన్యవాదాలు.

మీ విశ్వసనీయ

కృష్ణప్రియ .కె.ఎస్

''కృష్ణప్రియ ప్రవిత''

krishnapriya.pravita@gmail.com

ఈ పత్రిక ఎడిటింగ్ చాలా బాగుంది. సమాచారం అంతటినీ చక్కని తీరులో అందిస్తున్నారు. ఈ పత్రిక విస్తృతంగా పంపిణీ జరగాలి. ఇది విజయం సాధించాలని నేను ఆకాంక్షిస్తున్నాను.

ధన్యవాదాలు

డాక్టర్ రత్న తివారీ

ratnapandey36740@gmail.com

ఇది చక్కని ప్రయత్నం. భారతదేశ అభివృద్ధి గాథను తెలుసుకునేందుకు ఉపయోగపడే విలువైన సమాచారం ఇందులో ఇస్తున్నారు. ఈ కృషిని కొనసాగించండి, దీన్ని వారం వారం ఇచ్చే ప్రయత్నం చేయండి.

ధన్యవాదాలు

pushpend1995@gmail.com

# ప్రపంచ ఆటబొమ్మల తయారీ కేంద్రంగా భారత్ ను నిలిపే యత్నం


చదరంగం, లుడో, వైకుంఠపాళి వంటి ప్రఖ్యాత గేమ్స్ ఆవిర్భావానికి స్థానం అయినప్పటికీ ప్రపంచంలో ఆటబొమ్మల అభివృద్ధి, తయారీకి ప్రముఖ కేంద్రాల్లో భారత్ ఒకటిగా నిలవలేకపోయింది. దేశీయ ఆటబొమ్మల ఉత్పత్తిదారులు, పరిశ్రమ ఇంతవరకు వెలికిరాని తమ సామర్థ్యాలను ప్రదర్శించే అవకాశం కల్పించడం, అందుకు సంబంధించిన వాతావరణం ఏర్పాటు చేయడం లక్ష్యంగా టాయ్ కాథాన్-2021 నిర్వహిస్తున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఆటబొమ్మల నిపుణులు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, స్టార్టప్ లు ఈ వేదికపై తమ ఆలోచనలు పరస్పరం పంచుకోవచ్చు. భారత ఆటబొమ్మల మార్కెట్ పరిమాణం 1.5 బిలియన్ డాలర్లు కాగా అందులో 80 శాతం ఆటబొమ్మలను మనం విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం.




దేశంలోని 33 కోట్ల మంది విద్యార్థుల్లోని నవకల్పనా శక్తిని ఒడిసి పట్టుకోవడం ఈ టాయ్ కాథాన్ లక్ష్యం. ఆటబొమ్మల తయారీలో భారత్ స్వయంసమృద్ధి సాధించడానికి ప్రభుత్వం దేశీయ ఆటబొమ్మల పరిశ్రమను ప్రోత్సహిస్తోంది. ఆరు మంత్రిత్వ శాఖలు, ప్రభుత్వ శాఖలు ఈ ప్రచారంలో పాలు పంచుకుంటున్నాయి. ఈ టాయ్ కాథాన్ లో పాల్గొంటున్న విద్యార్థులు, ఫ్యాకల్టీ సభ్యులు రూ. 50 లక్షల వరకు బహుమతులు గెలుచుకునే ఆస్కారం ఉంది.

## జీవన సరళత: ఒక మిస్డ్ కాల్ ఇవ్వండి, మీ ఎల్.పి.జి రీఫిల్ బుక్ చేసుకోండి

ప్రజల జీవనాన్ని మరింత సరళం చేసే ప్రక్రియలో భాగంగా ఎల్.పి.జి సిలిండర్లు బుక్ చేసుకునేందుకు మిస్డ్ కాల్ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఇండియన్ ఆయిల్ కస్టమర్లు




8454955555 నంబర్ కి మిస్డ్ కాల్ ఇచ్చి రీఫిల్ బుక్ చేసుకోవచ్చు. ఒడిశా రాజధాని భువనేశ్వర్ లో అయితే ఈ నంబర్ ను కొత్త కనెక్షన్ కు కూడా ఉపయోగించవచ్చు. తదుపరి దశలో ఈ సర్వీసును దేశంలోని ఇతర ప్రాంతాలకు కూడా విస్తరిస్తారు. మిస్డ్ కాల్ వాయిస్ ఇంటరాక్టివ్ రెస్పాన్స్ వ్యవస్థ (ఐవిఆర్ఎస్) సత్వర బుకింగ్ కు వీలు కల్పిస్తుంది; కస్టమర్లు ఎక్కువ సమయం పాటు కాల్ హోల్డ్ చేయాల్సి న అవసరం ఉండదు. కాల్ చార్జిలు కూడా ఉండవు.

## ప్రజారోగ్య వ్యవస్థలకు ఆక్సిజెన్ ప్లాంట్ల ఏర్పాటు కోసం రూ. 201 కోట్లు కేటాయించిన పిఎం కేర్స్ ఫండ్





పిఎం కేర్స్ ఫండ్ ట్రస్ట్ దేశంలోని ప్రజారోగ్య కేంద్రాల్లో 162 ప్రెషర్ స్వింగ్ అబ్జార్ ప్షన్(పిఎస్ఎ) మెడికల్ ఆక్సిజెన్ ప్లాంట్ల ఏర్పాటు కోసం రూ. 201.58 కోట్లు కేటాయించింది. 32 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 154.19 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల ప్లాంట్లు ఏర్పాటు చేస్తారు. కరోనా మహమ్మారి కాలంలో ఆక్సిజన్ తగినంతగా, నిరంతరాయంగా సరఫరా చేయడం తప్పనిసరి.


# ఏడాదిలో 16 శాతం పెరిగిన మహిళా పోలీసు సిబ్బంది



రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో మహిళా పోలీసు సిబ్బంది సంఖ్య 16 శాతం పెరిగింది. పోలీసు సర్వీసులో మహిళలు అధికంగా ఉన్న రాష్ట్రాల్లో బిహార్ అగ్రస్థానంలో ఉంది. సివిల్ పోలీసు, జిల్లా సాయుధ రిజర్వ్ పోలీసు, ప్రత్యేక సాయుధ పోలీసు, ఇండియా రిజర్వ్ పోలీసు బెటాలియన్లు సహా బీహార్ పోలీసుల్లో మహిళల సంఖ్య 25.3 శాతం ఉంది. 19.15 శాతం మహిళా పోలీసు సిబ్బందితో హిమాచల్ ప్రదేశ్ రెండో స్థానంలో నిలిచింది.

## ఎం.ఎస్.పి కింద 2020-21 ఆర్థిక సంవత్సరంలో 23.41% పెరిగిన ధాన్యం సేకరణ




2020-21 ఖరీఫ్ లో ధాన్యం సేకరణ గత ఆర్థిక సంవత్సరంతో పోల్చితే 23.41 శాతం పెరిగింది. 2021 జనవరి 20వ తేదీ వరకు 575.36 ఎల్ఎంటి (లక్ష మెట్రిక్ టన్నులు) ధాన్యాన్ని సేకరించారు. గత ఏడాది ఇదే సమయంలో సేకరించిన ధాన్యం 466.22 ఎల్ఎంటి. సేకరించిన మొత్తం ధాన్యం 575.36 ఎల్ఎంటిలో 35.24 శాతం అంటే 202.77 ఎల్ఎంటి వాటా పంజాబ్ దే. 2014 సంవత్సరం నుంచి పంటల ఉత్పత్తి వ్యయాలపై 1.5 రెట్లు ఎం.ఎస్.పిగా రైతులకు చెల్లిస్తున్నారు. ధాన్యం ఎం.ఎస్.పి 2.4 రెట్లు పెరిగింది.

## సామాన్య మానవునికి వరంగా మారిన ఇ-సంజీవని



కొవిడ్-19 కారణంగా సురక్షితమైన దూరం ఒక సామాజిక నిబంధనగా మారిన నేపథ్యంలో ఆరోగ్య మంత్రిత్వ శాఖ నిర్వహణలోని ఇ సంజీవని టెలీ మెడిసిన్ సర్వీసు ఒక వరంగా నిలిచింది. ఇప్పటివరకు టెలీ కన్సల్టేషన్ల సంఖ్య పది లక్షల మైలురాయిని దాటింది. తమిళనాడు 3.74 లక్షల టెలీ కన్సల్టేషన్లతో అధిక కేసులు నమోదు చేసింది. ఇదిలా ఉండగా ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్ నెస్ కేంద్రాలు 2020 సంవత్సరంలో 5.79 కోట్ల మధుమేహం, 7.13 కోట్ల రక్తపోటు పరీక్షలు నిర్వహించాయి.

## 2025 నాటికి యుకెను దాటి ఐదో పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారనున్న భారత్

భారతదేశం 2025 నాటికి యుకెను దాటి ప్రపంచంలో ఐదో పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారనుందని, 2030 నాటికి మూడో స్థానానికి చేరుతుందని యుకెకు చెందిన మేధావుల సంస్థ అంచనా వేసింది. భారతదేశం కొవిడ్-19 వల్ల ప్రభావితం కావడం కన్నా ముందు 2019లోనే యుకెను దాటి ఐదో పెద్ద ఆర్థిక వ్యవస్థ అయింది. కాగా 2025 నాటికి యుకెను, 2027 నాటికి జర్మనీని, 2030 నాటికి జపాన్ ను భారత ఆర్థిక వ్యవస్థ అధిగమిస్తుందని యుకె సెంటర్ ఫర్ ఎకనామిక్స్ అండ్ బిజినెస్ రీసెర్చ్ అంచనా వేసింది. 2021లో భారత ఆర్థిక వ్యవస్థ 9 శాతం వృద్ధిని సాధిస్తుందని కూడా ఆ సంస్థ తెలిపింది.




## డిజిటల్ కేలెండర్, డైరీ ప్రారంభం


గూగుల్ ప్లే స్టోర్ లింక్ నుండి, ఆండ్రాయిడ్ డివైజెస్ లో అప్లికేషన్ డౌన్‌లోడ్ చేసుకునేందుకు లింక్
https://play.google.com/store/apps/details?id=in.gov.calendar

IOS డివైజెస్ లో, యాప్ ల నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు
https://apps.apple.com/in/app/goi-calendar/id1546365594

https://goicalendar.gov.in/

## సర్వే భవంతు సుఖినః సర్వే సంతు నిరామయాః

# సాకారమవుతున్న స్వప్నం



కరోనా వైరస్‌పై యుద్ధంలో భారతదేశం శాస్త్ర-పరిశోధన, సాంకేతికతలను ప్రధాన ఆయుధాలుగా ప్రయోగించింది. తద్వారా టీకాల తయారీతో ఈ పోరాటం నేడు నిర్ణయాత్మక దశకు చేరింది. సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, భారత్ బయోటెక్ సంస్థలు రూపొందించిన ఈ టీకాల వినియోగానికి ‘డ్రగ్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా’ (డీసీజీఐ) ఆమోదం తెలిపింది. అటుపైన జనవరి 16 నుంచి ప్రపంచంలోనే అత్యంత భారీ రోగనిరోధకత కల్పన కసరత్తుకు భారత్ శ్రీకారం చుట్టింది. ఈ పరిణామాలతో కొవిడ్-19 రహిత భారతదేశం దిశగా మార్గం సుగమమైంది. అలాగే కేవలం 10 నెలల్లో అభివృద్ధి చేసిన ఈ స్వదేశీ టీకాలు స్వావలంబన సాధనలో భారత్ అంకితభావాన్ని ప్రస్ఫుటం చేస్తున్నాయి.



భారతదేశపు కొవిడ్-19 టీకాల కసరత్తుకు శ్రీకారం: ప్రధాని మోదీ ప్రసంగం కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

ఈ చారిత్రక విజయాన్ని అభివర్ణించేందుకు మాటలు చాలవు. ఇప్పటికి 10 నెలలుగా అన్ని వయోవర్గాల ప్రజల కదలికలపై ఆంక్షలు కొనసాగిన నేపథ్యంలో ఈ విజయం మరింత ప్రాముఖ్యం సంతరించుకుంది. ఈ పరిస్థితుల నడుమ టీకాల ప్రక్రియకు శ్రీకారం చుట్టడంతో జాతి స్వప్నం సాకారమైంది. సంక్షోభాన్ని అవకాశంగా మలచుకుంటూ రెండు దేశీయ టీకాలను భారత్ రూపొందించింది.

ఒకవైపు ప్రాణరక్షణకు ప్రాధాన్యంతో, మరోవైపు ఆర్థిక కార్యకలాపాలకు ఊపునిస్తూ ప్రభుత్వం ప్రణాళికబద్ధ చర్యలతో ముందడుగు వేసింది. ఈ పయనంలో నేడు భారతదేశం నిర్ణయాత్మక దశకు చేరింది. ఆ మేరకు దేశంలోని ప్రజలకు మాత్రమేగాక ప్రపంచంలోని ఇతర దేశాల ప్రజల ప్రాణరక్షణకూ సేవలందిస్తోంది.



## టీకాలు ఇచ్చే ప్రక్రియ అంచనా కోసం డ్రై రన్ నిర్వహణ

టీకాల ప్రక్రియ సజావుగా సాగేలా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోగల 736 జిల్లాల్లో 3 విడతలుగా నమూనా కసరత్తును భారత్ నిర్వహించింది.

- ప్రతి జిల్లాలోనూ కనీసం మూడు ప్రదేశాల్లో నమూనా కసరత్తు (డ్రైరన్) నిర్వహించారు. వీటిలో ప్రజారోగ్య సదుపాయాలు, ప్రైవేటు ఆస్పత్రులు, పట్టణ/గ్రామీణ సౌలభ్ కేంద్రాలున్నాయి.
- రాష్ట్ర, జిల్లా, సమితుల స్థాయి ఆస్పత్రులలో కలెక్టర్ల పర్యవేక్షణ కింద నమూనా కసరత్తు నిర్వహించడం ద్వారా అధికారులకు తమ పాత్రలు, బాధ్యతలపై అవగాహన కల్పించారు.
- క్షేత్రస్థాయిలో 'కొ-విన్' ఆప్ వినియోగంపై అంచనా కోసం కూడా నమూనా కసరత్తు (డ్రైరన్) నిర్వహించారు.

### శిక్షణతో సహా టీకాల ప్రక్రియ కోసం వ్యవస్థ ఎలా సిద్ధమైందంటే:

ప్రపంచంలోనే భారీ టీకాల ప్రక్రియను జనవరి 16 నుంచి భారత్ ప్రారంభించింది. ఇందుకోసం కేంద్రం కనీసం 26 వాస్తవిక సాదృశ సమావేశాలు నిర్వహించింది

| | |
|---|---|
| **2,360** ప్రధాన శిక్షకులకు శిక్షణ | **61,000** కార్యక్రమ నిర్వాహకులు |
| **02** లక్షల మంది టీకా సిబ్బంది | **3.7** లక్షల మంది టీకా సహాయ బృందాలు |

ప్రతి సహాయబృందంలో ఒకరు టీకా వేసేవారు, నలుగురు సహాయకులు

కొవిడ్-19 మహమ్మారిపై భారతదేశం ప్రపంచంలోనే అతి భారీ టీకా యుద్ధానికి శ్రీకారం చుట్టిన 2021 జనవరి 16.. చరిత్రలో శిలాక్షరంగా వెలుగొందుతుంది. ప్రధాన మంత్రి ఈ కార్యక్రమాన్ని అన్ని రాష్ట్రాల్లోని 3,000 టీకా కేంద్రాల్లో ప్రారంభించారు. ఈ దిశగా పూర్తి సంసిద్ధతతో ముందడుగు వేసిన ప్రభుత్వం పుణెలోని సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా నుంచి మోతాదుకు రూ. 200 వంతున 110 లక్షల ''కొవిషీల్డ్'' టీకాలను కొనుగోలు చేసింది. అలాగే భారత్ బయోటెక్ నుంచి 55 లక్షల ''కొవాగ్జిన్'' టీకాలకుగాను 38.5 లక్షల మోతాదులను రూ. 295 వంతున కొనుగోలు చేయగా, 16.5 లక్షల మోతాదులను ఆ సంస్థ ఉచితంగా అందజేసింది. దీంతో ప్రభుత్వానికి రెండో టీకా సగటున రూ. 206కే లభ్యమైంది.

### ప్రపంచానికి ఆశారేఖగా భారత్

ప్రపంచంలో ఉత్పత్తిచేసే టీకాలలో దాదాపు 60 శాతం భారత్‌లోనే తయారవుతుండగా ఏటా పిల్లలకు, మహిళలకు 65 కోట్ల టీకాలు ఇస్తున్న అనుభవం మన దేశానికి ఉంది. ఇతర దేశాలతో పోలిస్తే టీకాల తయారీలో భారత్ అగ్రస్థానంలో కొనసాగుతుండగా భారత విజ్ఞాన, శాస్త్ర పరిజ్ఞాన నైపుణ్యాన్ని ప్రపంచం గుర్తించింది.

ఇక 28 దేశాల్లో నిర్వహించిన 'ఎడెల్మన్ పీఆర్ ట్రస్ట్ బారోమీటర్




# మెరుగైన మౌలిక వసతులు, కోల్డ్-చైన్ల వ్యవస్థ ద్వారా సామాన్యులకు అందనున్న టీకా

### 1వ దశ



**టీకా తయారీదారులు:** 2
'కొవాగ్జిన్'తో సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా; 'కొవిషీల్డ్'తో భారత్ బయోటెక్

### 2వ దశ



భారీ నిల్వ సదుపాయాలు/'4
- కర్ణాల్
- కోల్‌కతా
- చెన్నై
- ముంబై

**పెద్ద రాష్ట్రాల్లో నిల్వ కేంద్రాలు సిద్ధం**


| | | | |
|---|---|---|---|
| ఉత్తర్ ప్రదేశ్ | 9 | జమ్ము, కశ్మీర్ | 2 |
| మధ్య ప్రదేశ్ | 4 | కర్ణాటక | 2 |
| గుజరాత్ | 4 | రాజస్థాన్ | 2 |

### 3వ దశ




అన్ని రాష్ట్రాల్లో కనీసం ఒక టీకా నిల్వ కేంద్రం. రెండో అంచెలో దేశవ్యాప్తంగా 60 భారీ నిల్వ కేంద్రాలు

### 4వ దశ



**కోల్డ్ చైన్ కేంద్రాలు:** సుమారు 29,000 కోల్డ్ స్టోరేజీలుండగా, టీకాలను వీటినుంచే టీకాలిచ్చే కేంద్రాలకు తరలిస్తారు






"భారత్ స్థితిగతులు/పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఈ టీకాలు రూపొందించబడ్డాయి. టీకాల ప్రక్రియలో భారత్ అనుభవంతోపాటు మారుమూల ప్రాంతాలకు చేరగల వ్యవస్థలు కరోనా టీకాల కార్యక్రమంలో ఎంతో ప్రయోజనకరం. అత్యంత ప్రతికూల పరిస్థితుల్లో అత్యుత్తమ కృషిగాను వైద్యులు, ఇతర సిబ్బంది, శాస్త్రవేత్తలు, పోలీసులు, పారిశుధ్య కార్మికులు సహా కరోనా యోధులందరికీ మా కృతజ్ఞతలు. అనేక ప్రాణాలను రక్షించిన వీరందరికీ మనం సదా కృతజ్ఞులమై ఉందాం."

- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

సర్వే' ఫలితాలను పరిశీలిస్తే- ప్రపంచంలో అత్యధికంగా భారతీయులలో 80 శాతం దేశీయ టీకాలపై విశ్వాసం ప్రకటించగా, బ్రిటన్‌లో 66, జర్మనీలో 62, అమెరికాలో 59, రష్యాలో 40 శాతం వంతున మాత్రమే దేశీయ టీకాలపై విశ్వాసం వ్యక్తమవడం గమనార్హం. స్వదేశంపై భారతీయుల్లో విశ్వాసానికి కారణం మన శాస్త్రవేత్తల శక్తిసామర్థ్యాలే.

## శాస్త్ర-సాంకేతిక పరిజ్ఞానాలే ప్రాతిపదిక

శాస్త్ర విజ్ఞానం, ఆవిష్కరణలు లేకపోతే ప్రపంచం స్తంభించిపోతుంది. కరోనాపై యుద్ధంలో దేశ అగ్ర నాయకత్వం ఆలోచన విధానానికీ ప్రాతిపదిక ఇదే. కరోనాతో పోరులో భాగంగా శూన్య స్థాయి నుంచి మౌలిక వసతుల కల్పన లేదా

పేదలకు సంక్షేమ ప్యాకేజీల అమలు సహా దిగ్బంధం వేళ

# సామాన్యులందరికీ టీకా చేరికపై భరోసా





### 5వ దశ

అవసరాలకు అనుగుణంగా అన్ని కేంద్రాలకూ జనవరి 14 నాటికే టీకాల చేరవేత



### 7వ దశ

కొవిడ్ టీకాల ప్రక్రియపై పర్యవేక్షణకు 'కొవిడ్ వ్యాక్సిన్ ఇంటెలిజెన్స్ వర్క్' (కొ-విన్) మొబైల్ అనువర్తనం రూపకల్పన



**టీకాలిచ్చే కేంద్రాలకు టీకా చేరవేయడం కోసం**

- 240 వాక్-ఇన్ కూలర్లు
- 70 వాక్-ఇన్ ఫ్రీజర్లు
- 41,000 డీప్ ఫ్రీజర్లు
- 45,000 ఐస్-లైన్డ్ రిఫ్రిజిరేటర్లు
- 300 సోలార్ రిఫ్రిజిరేటర్లు

### 6వ దశ

తొలి విడతలో 3 కోట్ల మంది ముందు వరుస యోధులకు టీకాలు

**కఠిన ఆంక్షలు కొనసాగింపు**

టీకాలిచ్చే సమయంలో, ఆ తర్వాత మాస్కులు, 2 గజాల దూరం, పరిశుభ్రత పాటించడం కొనసాగుతుంది

ఇతరత్రా సామాన్యుల వెతలు తీర్చేందుకు ఆర్థిక సహాయం లేదా టీకా అభివృద్ధిలో సామర్థ్య నిరూపణ తదితరాల్లో శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాలను ప్రభుత్వం ప్రాతిపదికగా స్వీకరించింది.

చివరకు టీకాలకు ఆమోదం పొందడంలోనూ ఈ బృందం క్షేత్రస్థాయి అవసరాలకు ప్రాధాన్యమిచ్చింది. ఆ మేరకు నిల్వ, శీతల సదుపాయాలు, సేకరణ ప్రక్రియ, టీకాల ప్రభావంపై భరోసా, ప్రజలకు టీకా చేరవేత తదితరాలపై కసరత్తు చేసింది. ఈ నేపథ్యంలో ప్రాధాన్యం ప్రాతిపదికన టీకాను అందుబాటులోకి తేవాలని ప్రధాన మంత్రి జూలై నెలాఖరులో ప్రతిపాదించారు. అంతేగాక టీకాల రూపకల్పన కోసం 'పిఎం కేర్స్ నిధి' నుంచి, స్వావలంబన భారతం ప్యాకేజీ నుంచి ఆర్థిక సాయం కూడా మంజూరు చేయబడింది.

## టీకా సిద్ధమయ్యేలోపే చట్రం సిద్ధం

ప్రపంచంలోనే అత్యంత భారీ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించడం సవాలుతో కూడుకున్నదే. కానీ, ప్రతి స్థాయిలోనూ సంపూర్ణ సంసిద్ధత ఫలితంగానే ఇది సాధ్యమైంది. ఆ మేరకు చివరి అంచె దాకా చేర్చేందుకు తగిన శీతల నిల్వ మౌలిక వసతులు సిద్ధం చేయబడ్డాయి. దీనికి సంబంధించి ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకూ ప్రామాణిక మార్గదర్శకాలు పంపి, నివేదికలు తెప్పించుకుంది. అటుపైన విద్యుత్తుసహిత, విద్యుత్తురహిత శీతల నిల్వ సామర్థ్యాన్ని

- **దేశవ్యాప్తంగా జనవరి 16న ప్రారంభమైన టీకాల కార్యక్రమంలో జనవరి 18నాటికి 3,81,305 మందికి టీకా వేయబడింది.**
- **జనవరి 18నాటికి చురుకైన కేసుల కన్నా కోలుకున్న రోగుల సంఖ్య 1 కోటి దాటింది. మరణాల సగటు కూడా కేవలం 1.44 శాతమే**



# కొవిడ్-19 టీకాపై కీలక ప్రశ్నలు

ప్రశ్న జవాబు

**కొవిడ్-19 టీకా అందరికీ ఒకే సమయంలో ఇవ్వబడుతుందా?**

టీకాల లభ్యతను బట్టి ప్రాధాన్యం మేరకు టీకా కోసం తీవ్ర ముప్పుగల వర్గాలను ప్రభుత్వం ఎంపిక చేసింది. తొలి బృందంలో ఆరోగ్య, ముందువరుస సిబ్బంది, 2వ బృందంలో 50 ఏళ్లు దాటిన వ్యక్తులు, 50 ఏళ్లలోపు ఇతర వ్యాధులుగలవారు ఉన్నారు.

ప్ర-జ **టీకా తప్పనిసరిగా తీసుకోవాలా?**

కొవిడ్-19 టీకా వేసుకోవడం స్వచ్ఛందమే. కానీ, స్వీయరక్షణ, వ్యాధి వ్యాప్తి నివారణకు ప్రతి ఒక్కరూ పూర్తి మోతాదులో టీకా తీసుకోవడం మంచిది.

ప్ర-జ **కొవిడ్-19 నుంచి కోలుకున్న వ్యక్తి కూడా టీకా తీసుకోవడం అవసరమా?**

అవసరమే. ఈ వ్యాధిని ఎదుర్కొనగల బలమైన రోగనిరోధక శక్తి పెంపొందడంలో టీకా తోడ్పడుతుంది.

ప్ర-జ **కొవిడ్-19 వ్యాధి (నిర్ధారిత/అనుమానిత) సోకిన వారికి టీకా ఇచ్చే వీలుందా?**

కొవిడ్-19 వ్యాధి నిర్ధారిత లేదా అనుమానితులవల్ల టీకా కేంద్రాల్లో ఆ వ్యాధిని ఇతరులకు వ్యాపింపజేసే ముప్పు ఉంటుంది. అందువల్ల అటువంటి వారు వ్యాధి లక్షణాలు తగ్గిన తర్వాత 14 రోజుల వరకూ టీకాను వాయిదా వేసుకోవాలి.

ప్రశ్న జవాబు

**స్వల్ప వ్యవధిలో ప్రయోగ పరీక్షలు ప్రవేశపెట్టిన ఈ టీకా సురక్షితమేనా?**

టీకాల భద్రత, సామర్థ్యం ప్రాతిపదికగా సంబంధిత ప్రమాణాల నియంత్రణ సంస్థలు ఆమోదించిన తర్వాతనే దేశంలో టీకాలు ప్రవేశపెట్టబడతాయి.

ప్ర-జ **ఒకటికన్నా ఎక్కువ టీకాలున్నపుడు ఏ టీకా వేయాలో ఎలా నిర్ణయిస్తారు?**

టీకాల తయారీకి లైసెన్సు ఇచ్చేముందు నమూనా టీకాల భద్రత, సామర్థ్యంపై నిర్వహించిన ప్రయోగ పరీక్షల సమాచారం మేరకు డ్రగ్ కంట్రోలర్ ఆఫ్ ఇండియా వాటిని నిశితంగా పరిశీలిస్తుంది. కాబట్టి లైసెన్స్ మంజూరైన కొవిడ్-19 టీకాలన్నీ సాపేక్షంగా భద్రత, సామర్థ్యం కలిగి ఉంటాయి. అయితే, తొలుత ఒక రకం, రెండోసారి మరొక రకం టీకాలను వాడకూడదు కాబట్టి పూర్తి మోతాదు కింద ఏదో ఒక రకాన్నే వినియోగిస్తారు.

ప్ర-జ **పేరు నమోదు సమయంలో ఫోటో గుర్తింపు అవసరమా?**

నమోదు చేసుకునే సమయంలో సమర్పించిన ఫోటో గుర్తింపు ధ్రువీకరణను టీకా వేసుకునేటపుడు తప్పక చూపాల్సి ఉంటుంది.

---

అంచనా వేసింది. ఇందులో విద్యుత్తురహిత శీతల నిల్వ కేంద్రాల నిర్వహణను ముందుగా పరిశీలించింది.

దేశంలో ఇప్పటికే 4 భారీ నిల్వ కేంద్రాలుండగా మరో 35 రెండో అంచె కేంద్రాలున్నాయి. అయినప్పటికీ ప్రతి రాష్ట్రంలో ఒక భారీ టీకా నిల్వ కేంద్రం తప్పనిసరిగా ఉండేవిధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగా తొలి అంచె కేంద్రాల తరహాలోనే రెండో అంచెలోని 35 కేంద్రాలను ఉన్నతీకరించడమే కాకుండా

> **కొవిడ్-19 మహమ్మారి నిర్మూలన దిశగా నిర్ణయాత్మక చర్యల కొనసాగింపు ద్వారా భారత్ తన దృఢ సంకల్పాన్ని చాటుతోంది. ప్రపంచంలో అతిపెద్ద టీకా తయారీదారుగా అందుకు తగిన స్థానంలో ఉంది. మనమంతా సమష్టిగా కృషిచేస్తే అత్యంత దుర్బల వర్గాల రక్షణ కోసం సురక్షిత, సమర్థ టీకాలను అందించవచ్చు.**
> - టెడ్రస్ అధానం ఘెబ్రియేసస్, ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్



**ప్రశ్న - జవాబు**

### భారతదేశంలో ప్రవేశపెట్టిన టీకా ఇతర దేశాల టీకాలతో పోలిస్తే సమర్థమైనదేనా?

అవును.. భారత్ టీకా ఇతర దేశాల టీకాలకన్నా సమర్థమైనదే. వివిధ దశల్లో పరీక్షలు నిర్వహించి సంతృప్తి చెందిన తర్వాతే వీటి భద్రత, సామర్థ్యం నిర్ధారించబడ్డాయి.

**ప్ర-జ** **టీకా కేంద్రం వద్ద ఫొటో గుర్తింపు చూపనివారికి టీకా ఇస్తారా?**

టీకా లబ్ధిదారుల నమోదు, టీకా కేంద్రాల వద్ద తనిఖీ నిమిత్తం ఫొటో గుర్తింపు సమర్పణ తప్పనిసరి.

**ప్ర-జ** **ఆరోగ్యశాఖ వద్ద నమోదు చేసుకోకపోతే టీకా తీసుకోవడం వీలుకాదా?**

వీలుకాదు... టీకా కోసం లబ్ధిదారుల నమోదు తప్పనిసరి. ఆ తర్వాత మాత్రమే టీకా కోసం వెళ్లాల్సిన ప్రదేశం, సమయం గురించి సమాచారం పంపబడుతుంది.

**ప్ర-జ** **అర్హులైన లబ్ధిదారుల నమోదుకు అవసరమైన పత్రాలేమిటి?**

నమోదు కోసం ఈ జాబితాలోని వ్యక్తిగత గుర్తింపు పత్రాల్లో ఏదైనా సమర్పించవచ్చు: ఆధార్ కార్డు; డ్రైవింగ్ లైసెన్స్; కార్మిక మంత్రిత్వశాఖ జారీచేసిన ఆరోగ్యబీమా స్మార్ట్ కార్డ్; గ్రామీణ ఉపాధిహామీ జాబ్ కార్డ్; ఎంపి/ఎమ్మెల్యే/ఎమ్మెల్సీ ఇచ్చిన అధికారిక గుర్తింపు కార్డ్; పాన్ కార్డ్; బ్యాంకు/తపాలా శాఖ పాస్‌బుక్; పాస్‌పోర్ట్; పెన్షన్ పత్రం; కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ/ప్రభుత్వరంగ/పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు ఇచ్చే ఫొటో గుర్తింపు కార్డు; ఓటరు గుర్తింపు కార్డ్; ఎన్‌పిఆర్ కింద ఆర్‌జిఐ జారీ చేసే స్మార్ట్ కార్డ్.

**ప్రశ్న - జవాబు**

### నేను టీకాకు అర్హుడనని తెలిసేదెలా?

అర్హులైన లబ్ధిదారులు ఏ టీకా కేంద్రంలో, ఏ రోజున, ఏ వేళకు టీకా వేయించుకోవాలో తెలుపుతూ వారి నమోదిత సెల్ నంబరుకు సంక్షిప్త సందేశం పంపబడుతుంది. లబ్ధిదారుల నమోదు, టీకా విషయంలో అసౌకర్యం లేకుండా చూడటమే దీని ఉద్దేశం.

**ప్ర-జ** **టీకా తీసుకునే గడువు తేదీ గురించి లబ్ధిదారుకు ఎలా తెలుస్తుంది?**

ఆన్‌లైన్ నమోదు తర్వాత లబ్ధిదారుల సెల్ నంబరుకు టీకాలిచ్చే గడువు తేదీ, సమయం ప్రదేశం గురించి సంక్షిప్త సందేశం అందుతుంది.

**ప్ర-జ** **కేన్సర్, మధుమేహం, అధిక రక్తపోటు వంటి వ్యాధులకు మందులు వాడేవారు కొవిడ్-19 టీకా తీసుకోవచ్చా?**

తీసుకోవచ్చు... ఒకటికన్నా ఎక్కువ ఇతర వ్యాధులున్నవారు కూడా కొవిడ్-19 టీకా తీసుకోవాల్సి ఉంటుంది.

**ప్ర-జ** **ఏంటీబాడీస్ ఎప్పుడు ఏర్పడతాయి?**

సాధారణంగా కొవిడ్-19 టీకా రెండో మోతాదు తీసుకున్న తర్వాత రెండు వారాలకు ఏంటీబాడీస్ స్థాయిలు పెరుగుతాయి.

**ప్ర-జ** **టీకా కేంద్రం వద్ద తీసుకోవాల్సిన నివారణ/ముందు జాగ్రత్త చర్యలేమైనా ఉన్నాయా?**

కొవిడ్-19 టీకా వేశాక కనీసం 30 నిమిషాలు అక్కడే విశ్రాంతి తీసుకోవాలి. ఏదైనా ఇబ్బంది, అసౌకర్యం అనిపిస్తే సమీపంలోని ఆరోగ్య సిబ్బందికి తెలియజేయాలి.

> **టీకాలకు దేశం పూర్తిగా సిద్ధం గనుక కొవిడ్-19 అంతానికి ఇది ఆరంభమని నేను చెబితే అతిశయోక్తి కాదుగానీ, మార్గదర్శకాలను పాటించాలని ప్రజలకు సూచిస్తున్నాను.**
>
> **-డాక్టర్ హర్షవర్ధన్,**
> **కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి**



దేశంలోని మొత్తం కేంద్రాల సంఖ్యను 60కి పెంచింది.

దీంతోపాటు టీకాల తరలింపు కోసం కేంద్రాల అవసరాల మేర వాక్-ఇన్ కూలర్లు, డీప్ ఫ్రీజర్లు, ఐస్-లైన్డ్ రిఫ్రిజిరేటర్లు వగైరా సిద్ధం చేసింది. అలాగే 2021 జనవరి 14 నాటికి నిర్దేశిత కేంద్రాలకు టీకాలు సరఫరా చేయబడ్డాయి.

### మన భద్రతే... మన దేశ భద్రత

టీకాతో కరోనా వైరస్ నుంచి రక్షించే నిరోధకశక్తి పెరిగి, వ్యాధి వ్యాప్తి ముప్పు కూడా తగ్గుతుంది.

## దేశీయ టీకా చవకైనది మాత్రమేగాక ప్రభావశీలమైనది

| ఉత్పత్తిదారు | ధర | ఉష్ణోగ్రత |
|---|---|---|
| కొవిషీల్డ్ (భారత్) | 200 | 2-8 డిగ్రీలు |
| కొవాగ్జిన్ (భారత్) | 206 | 2-8 డిగ్రీలు |
| ఫైజర్ (పలుదేశాల్లో వాడకం) | 1431 | -70 డిగ్రీలు |
| మోడర్నా | 2700 | 2-8 డిగ్రీలు |
| సినోఫార్మ్ (చైనా) | 5650 | 2-8 డిగ్రీలు |
| సైనోవాక్ బయోటెక్ (చైనా) | 1027 | 2-8 డిగ్రీలు |
| నోవావాక్స్ | 1114 | 2-8 డిగ్రీలు |
| స్పుత్నిక్ (గమల్గా సెంటర్, రష్యా) | 734★ | 2-8 డిగ్రీలు |
| జాన్సన్ అండ్ జాన్సన్ | 734 | 2-8 డిగ్రీలు |

★ధర- రూపాయల్లో- భారత్‌లో తయారైనప్పుడు భిన్నంగా ఉంటుంది

### సరైన చర్యలతో ముందడుగు: కరోనా వైరస్‌పై యుద్ధంలోప్రపంచానికి భారత్ నాయకత్వం:

- ప్రధాని 2020 మార్చి 24న దిగ్బంధం ప్రకటించినపుడు భారత్‌లో కేసుల సంఖ్య సుమారు 500 మాత్రమే.
- దిగ్బంధం ప్రకటించే నాటికి కేసులు 3 రోజులకే రెట్టింపవుతూ పెరుగుదల వేగం 19.6 శాతంగా ఉండేది.
- దిగ్బంధం ప్రకటన ఏమాత్రం ఆలస్యమైనా నిష్ప్రయోజనం అయ్యేది. వ్యాధి ఉధృతివల్ల అధిక శాతం జనాభాకు అది సంక్రమించి ఉండేది.
- అది ప్రభుత్వం సవాలును ఎదుర్కొంటున్న దశ. అలాగే మహమ్మారిని ఎదుర్కొనే దిశగా మౌలిక వసతుల పెంపు అప్పట్లో కీలకం.
- కరోనా మహమ్మారిపై పోరాటానికి మౌలిక ఆరోగ్య వసతుల కల్పన కోసం దిగ్బంధం వ్యవధిని ప్రభుత్వం సద్వినియోగం చేసుకుంది. కొవిడ్-19 చికిత్స కోసం 15,362 ఆరోగ్య సదుపాయాలు, సుమారు 15.40 లక్షల ఏకాంత చికిత్స పడకలు, 2.70 లక్షల ఆక్సిజన్ మద్దతు పడకలు, 78,000 ఐసీయూ పడకలు సిద్ధం చేయబడ్డాయి.
- ప్రభుత్వ ఆస్పత్రులలో కేవలం 12,000 వెంటిలేటర్లు ఉండగా, అదనంగా 32,400 సరఫరా చేయబడ్డాయి.
- రాష్ట్ర ప్రభుత్వాలకు 3.70 కోట్ల ఎన్-95 మాస్కులు, 1.60 కోట్ల పిపిఇ కిట్లు కూడా అందజేయబడ్డాయి.

## మరో నాలుగు టీకాల కోసం కృషి చేస్తున్న భారత్

- **జైడస్ క్యాడిలా:**
  అహ్మదాబాద్ లోని ఈ కంపెనీ 2020 డిసెంబరులో 2వ దశ పరీక్షలు పూర్తిచేసి, ప్రస్తుతం 3వ దశ పరీక్షలు కొనసాగిస్తోంది.
- **స్పుత్నిక్ 'వి':**
  రష్యాలోని గమలేయా రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎపిడమాలజీ అండ్ మైక్రోబయాలజీ సంస్థ టీకా స్పుత్నిక్ 'వి' 3వ దశ పరీక్షలకు డిసిజిఐ అనుమతి ఇచ్చింది. భారత్‌లో హైదరాబాద్‌లోని డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ ఈ పరీక్షలు నిర్వహిస్తోంది.
- **బయోలాజికల్ 'ఇ':**
  హైదరాబాద్‌లోని ఈ సంస్థ ప్రొటీన్ ఆధారిత టీకాను రూపొందిస్తోంది. ఈ మేరకు అమెరికాలోని 'బేలార్ కాలేజ్ ఆఫ్ మెడిసిన్'తో సంయుక్తంగా నిర్వహిస్తున్న పరీక్షలు తొలిదశలో ఉన్నాయి. 2వ దశ పరీక్షలు 2021 మార్చిలో ప్రారంభం కావచ్చు.
- **జెనోవా:**
  పుణెలోని జెన్నోవా బయో ఫార్మాస్యూటికల్స్ సంస్థ టీకా కూడా మానవ ప్రయోగ దశకు చేరింది. ఇది ఎంఆర్ఎన్ఎ రకం టీకా. ప్రస్తుతం తొలిదశ పరీక్షలు సాగుతుండగా 2021 మే నెలలో 2వ దశ మొదలుకావచ్చు.

ఇతర దేశాల టీకాలతో పోలిస్తే, భారత టీకా ఎంతో చవకైనదేగాక ప్రభావశీలమైనది. నిపుణుల బృందం అధిపతి డాక్టర్ వి.కె.పాల్ చెప్పినట్లు- ''ఇది దాదాపు ఏ దుష్ప్రభావాలూ లేని అత్యంత సురక్షిత టీకా. ఎలాంటి ముప్పు వాటిల్లే అవకాశం లేదు; టీకా వేశాక కాస్త నీరసం లేదా నొప్పి ఉండొచ్చు. కానీ, మనమంతా టీకా తీసుకునేందుకు సిద్ధమై మనతోపాటు మన దేశాన్ని రక్షించుకోవాలి.''

ఇక ప్రధాన మంత్రి నిర్దేశించిన- ''ప్రజా భాగస్వామ్యానికి ప్రాధాన్యం, ఎన్నికలలో బూత్ స్థాయి పనితీరు/రోగనిరోధక టీకా కార్యక్రమాల అనుభవాలు, ప్రస్తుత ఆరోగ్య సేవల కొనసాగింపు, శాస్త్రీయ-నియంత్రణ నిబంధనలకు కట్టుబాటు, ఐటీ ఆధారిత ప్రచారం'' అనే 5 ముఖ్య సూత్రాల దన్నుతో కరోనాను చావుదెబ్బ కొట్టడానికి భారత్ ముందంజ వేసింది. ■

# “ సాధారణంగా టీకా తయారీకి ఎనిమిది నుంచి పదేళ్లు పడుతుంది. టీకా అభివృద్ధిలో భారత్ నాయకత్వ స్థానంలో ఉంది ”

**ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం- భారత్‌లో అతి భారీ టీకాల కార్యక్రమం ప్రారంభమైంది- టీకా తయారు చేశాక ప్రాధాన్యం ప్రాతిపదికన టీకాలివ్వడం, పోలింగ్ సమయంలో బూత్ తరహా విధానం అమలుకు ప్రాముఖ్యం ఇచ్చి ఈ ప్రక్రియను ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఈ టీకా ప్రస్థానంపై ‘కొవిడ్-19 టీకాల ప్రక్రియపై జాతీయ నిపుణుల బృందం’ ఛైర్మన్, నీతి ఆయోగ్ (ఆరోగ్య విభాగం) సభ్యులు డాక్టర్ వి.కె. పాల్‌తో ‘న్యూ ఇండియా సమాచార్’ కన్సల్టింగ్ ఎడిటర్ సంతోష్ కుమార్ ప్రత్యేక ఇంటర్వ్యూలో కొన్ని ముఖ్యాంశాలు:**

**ప్ర ప్రాణాంతక మహమ్మారిపై పోరు, టీకా తయారీ దిశగా తొలినాళ్లలో ప్రభుత్వ ఆలోచన విధానమేమిటి?**

**జ** భారత్ ప్రతిస్పందన ఆది నుంచీ శాస్త్ర-సాంకేతిక పరిజ్ఞానాలతో ముడిపడి ఉంది. ఆ మేరకు ఏప్రిల్ నెలలోనే కార్యాచరణ బృందం ఏర్పాటుతోపాటు టీకా తయారీ దిశగా శాస్త్ర-సాంకేతిక పరిష్కారాల అన్వేషణ సహా అందుకు తగిన సదుపాయాల కల్పన బాధ్యతలు కూడా అప్పగించబడ్డాయి. దీంతో జాతీయ ప్రయోగశాలల శాస్త్రవేత్తలను, సంబంధిత పరిశ్రమ భాగస్వాములను టీకా తయారీకి ఈ బృందం ప్రోత్సహించింది. టీకా రూపకల్పనకు ఉజ్వల అవకాశాలు స్పష్టం కావడంతో తదనుగుణంగా ప్రభుత్వం వనరులతోపాటు నిధులనూ సమకూర్చింది. దేశంలోనే టీకాలను కనుగొని, తయారు చేయాలన్నదే ఆరంభం నుంచీ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఈ ప్రయత్నంలో మేం విజయం సాధించిన నేపథ్యంలో మరో నాలుగు టీకాలు కూడా పరీక్షల దశలో ఉన్నాయి. అలాగే భవిష్యత్తులో కొత్త టీకాలు రానుండగా, ఇప్పటికే సిద్ధంగా ఉన్న టీకాల ఉత్పత్తి పెరగనుంది.

**ప్ర దేశీయ టీకా ప్రస్థానంలో ఎలాంటి సవాళ్లు ఎదురయ్యాయి?**

**జ** ఇదెంతో సంక్లిష్ట సవాళ్లతో కూడుకున్నదే అయినా, మన శాస్త్రవేత్తల సామర్థ్యంపై మాకెలాంటి సందేహాలూ లేవు. ఆ మేరకు ఫలితాలేమిటో నేడు మీ కళ్లముందే కనిపిస్తున్నాయి.

**ప్ర టీకా కోసం ఇంత భారీ మౌలిక వసతులు... ముఖ్యంగా కోల్డ్ చైన్స్ సృష్టి సాధ్యమైంది?**

**జ** చూడండీ... దేశంలోని పిల్లలకు, గర్భిణులకు రోగనిరోధక టీకాలు వేయడంలో భారత్‌కు సుదీర్ఘ అనుభవం ఉంది. దేశవ్యాప్తంగా ఏటా 90 విడతలుగా 65 కోట్లకు పైగా టీకాలు వేస్తుంటారు. ఆ మేరకు కోల్డ్ స్టోరేజ్ సదుపాయాలు చాలావరకూ అందుబాటులో ఉండగా, ప్రస్తుత అవసరాలకు తగినట్లు మరికాస్త మెరుగుపరిచాం.



“ మన వ్యాక్సిన్ లు పూర్తిగా సురక్షితమైనవి. ఇందుకు సంబంధించి మన వద్ద డేటా చాలా ఉంది. వేల మంది పై పరీక్షలు జరిపిన అనుభవం ఉంది. మనకు ఈ ప్రక్రియను ముందుకు తీసుకెళ్ళే అవకాశం వచ్చింది. ఇప్పుడు జరుగుతున్న క్లినికల్ ట్రయల్స్ పూర్తయితే, మనకు మరింత సమాచారం లభిస్తుంది. మన ట్రయల్ పూర్తయితే, మనం మరింత పురోగతి సాధించవచ్చు.

**ప్ర-జ టీకా తయారీ కోసం ఎంపికైన ప్రధాన బృందం లేదా ఒక నిపుణుడుగా మీరు అదనంగా ఏదైనా చెప్పదలిచారా?**

నేను చెప్పేది ఏమిటంటే- వ్యాధిసోకే ముప్పు అధికంగా ఉన్నందున ఆరోగ్య కార్యకర్తలతో టీకాలిచ్చే ప్రక్రియ ప్రారంభమవుతోంది. ఇతరుల ప్రాణరక్షణ కోసం వారు తమ ప్రాణాలను పణంగా పెట్టారు. కాబట్టి సురక్షిత, ఉత్తేజపూరిత ఆరోగ్య కార్యకర్తల బృందం మనకు అవసరం. అటుపైన ముందువరుస యోధుల వంతు వస్తుంది. ఆ తర్వాత 50 ఏళ్లకు పైబడినవారికి టీకా ఇస్తారు. ఇందుకోసం సమాచార సాంకేతికతను వినియోగిస్తుండగా, ఎన్నికల సమయంలో బూత్ స్థాయి విధానం... అంటే- ఓటు వేయడానికి వచ్చే పద్ధతిని అనుసరిస్తూ ప్రజలకు టీకా వేస్తారు. టీకా ఇచ్చిన తదుపరి అనుసరించాల్సిన ప్రక్రియ గురించి గుర్తు చేస్తూ ప్రజలకు సందేశం వెళ్తుంది.




టీకాలిచ్చే కార్యక్రమంలో పాల్గొనే వారందరికీ శిక్షణ ఇచ్చాం. సమాచార సాంకేతికత వేదిక ద్వారా మౌలిక వసతులు, కోల్డ్ చైన్స్ సృష్టి శృంఖల నిర్వహణపై సూక్ష్మస్థాయి ప్రణాళికలు సిద్ధం చేశాం. లబ్ధిదారుల గుర్తింపుతోపాటు టీకాలిచ్చే ప్రదేశ, సమయాల నిర్ణయం, తద్వారా ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం వంటివాటికీ ఇదే పద్ధతిని అనుసరిస్తున్నాం.

**ప్ర కోల్డ్ సోరేజ్ సదుపాయాల సంఖ్య పెంచేందుకు ఇంకా ఏం చేశారు?**

**జ** కోల్డ్ చైన్స్ సృష్టి విస్తరణకొస్తే- మనకు ఇప్పటికే మొత్తం 39 వరకూ... ఇందులో 4 భారీ, 35 ద్వితీయ శ్రేణి మందుల డిపోలున్నాయి. ఇప్పుడు రెండో శ్రేణి మందుల డిపోలను కూడా ప్రథమ శ్రేణి డిపోలుగా మార్చాం. దీంతోపాటు కొన్ని కొత్తవి ఏర్పాటు చేయడం ద్వారా కోల్డ్ స్టోరేజ్ వసతుల సంఖ్య 60కి పెంచాం. అంటే- ప్రథమ శ్రేణి డిపోల సంఖ్య 60కి పెరిగిందన్న మాట. అటుపైన టీకాల ప్రక్రియ సందర్భంగా మరో 29,000 సరఫరా కేంద్రాలు ఏర్పాటవుతాయి.

**ప్ర ప్రతి ఒక్కరికీ టీకా వేయడం బృహత్కార్యం. కాబట్టి, ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటోంది?**

**జ** ఇంత భారీస్థాయిలో టీకాల కార్యక్రమమే ఓ పెద్ద సవాలు. అయితే, తొలిదశలో సుమారు 30 కోట్ల మందికి టీకాలు ఇస్తారు. కానీ, టీకాలు తీసుకోవాల్సిన వారు ఇంకా పెద్ద సంఖ్యలో ఉంటారు. పైగా టీకా లభ్యత ఇప్పటికీ తక్కువగానే ఉంది.

**ప్ర తదుపరి దశ ఎప్పుడో ప్రారంభం కాగలదో చెప్పగలరా?**

**జ** ప్రస్తుత 30 కోట్ల జనాభాకు టీకా లక్ష్యం పూర్తయ్యేందుకు మరో 7, 8 నెలలు పడుతుంది. అయితే, టీకా లభ్యత పెరిగేకొద్దీ తదుపరి దశలో టీకాల ప్రక్రియ వేగం పుంజుకునే వీలుంది.

**ప్ర రాష్ట్రాల భాగస్వామ్యం ద్వారా సహకారాత్మక సమాఖ్య తత్వానికి కేంద్ర ప్రభుత్వం ఉదాహరణగా నిలిచిన నేపథ్యంలో సమన్వయంలో ఏవైనా విభేదాలున్నాయా?**

**జ** అలాంటివేవీ లేవు. కరోనాను ఎదుర్కొనే విధాన ప్రక్రియలో ఏకాభిప్రాయానికి ఎక్కడా కొదవలేదు. టీకాతో ముందుకు వెళ్లాలన్నదే ప్రతిసారి వెల్లడైన ఉమ్మడి అభిప్రాయం. ప్రధాన మంత్రి నేతృత్వంలో ఇదంతా సజావుగా సాగిపోయింది. ప్రజా ప్రతినిధులు, ముఖ్యమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాలు ఒక జట్టుగా కృషి చేసిన నేపథ్యంలో ఈ స్ఫూర్తి భవిష్యత్తులోనూ కొనసాగనుంది.

**ప్ర టీకా ప్రస్థానంలో మొత్తం వ్యయం ఏ మేరకు ఉంటుంది?**

**జ** టీకా వ్యయం గురించి మాట్లాడటానికి ఇది తగిన సమయం కాదు. ప్రస్తుతం టీకాలను స్వల్ప మోతాదులో మాత్రమే కొనుగోలు చేశాం; భవిష్యత్తులో మరింత కొనాల్సి ఉంటుంది. టీకా తయారీకి మాత్రమేగాక సంబంధిత ప్రచారం, అవగాహన కార్యక్రమాల నిర్వహణ, సిరంజి ఖర్చులు వగైరా ఉంటాయి. కార్యక్రమం భారీ అయినప్పుడు ఇతరత్రా ఖర్చులు కూడా తప్పవు. ఏదేమైనా ద్వంద్వ విధానానికి తావుండదు కాబట్టి వనరులు తగ్గించే ప్రసక్తే లేదు.

**ప్ర కరోనాపై పోరులో భారత్ కృషిని, టీకా రూపకల్పనను ప్రపంచ ఆరోగ్య సంస్థతోపాటు ఇతర దేశాలూ కొనియాడుతున్న నేపథ్యంలో ఒక నిపుణుడుగా మీ అభిప్రాయం ఏమిటి?**

**జ** కరోనాపై భారత్ విజయం నాకెంతో సంతృప్తి కలిగించింది. వ్యాధి వ్యాప్తి తొలిదశలోనే కరోనా రోగుల కోసం ఐసొలేషన్ చికిత్స వార్డులు, పడకలు సిద్ధం చేయబడ్డాయి. అంతకుముందు వెంటిలేటర్లు, పీపీఈ కిట్లు మనదేశంలో తయారయ్యేవి కావు. అలాంటి స్థితినుంచి నేడు దేశం వాటిని ఎగుమతి చేస్తోంది. అలాగే రోగ నిర్ధారణకు సంబంధించి సున్నా స్థాయి నుంచి ఇవాళ రోజుకు 15 లక్షల మంది నమూనాలను పరీక్షించగలుగుతున్నాం. దిగ్బంధం ఫలితంగా వ్యాధి వ్యాప్తి సగటు తగ్గడంతోపాటు మరణాల సగటును 1.4 శాతానికి పరిమితం చేయగలిగాం.

# ఆధునిక సాంకేతికతతో అందరికీ అందుబాటులో ఇళ్ళు

**సొంతిల్లు ఉంటే ఆ వ్యక్తికి గౌరవం, ఆత్మవిశ్వాసం, గుర్తింపు ఉంటాయి. 2022 నాటికి అందరికీ సొంత ఇళ్ళను అందుబాటులోకి తేవటానికి చేస్తున్న కృషిలో భాగంగా దిగువ, మధ్యతరగతి ఆదాయ వర్గాల కోసం ప్రభుత్వం ఇటీవలే అంతర్జాతీయ సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించే తేలికపాటి ఇళ్ళ నిర్మాణ ప్రాజెక్టులు ప్రారంభించింది.**



ఇల్లు అంటే కేవలం నివసించే ప్రదేశం మాత్రమే కాదు. ఉద్వేగాలు, జ్ఞాపకాలు కూడా దానితో పెనవేసుకొని ఉంటాయి. అది ప్రజలకు గౌరవాన్ని, భద్రతను కూడా ఇస్తుంది. 2014 లో ప్రధాని నరేంద్ర మోదీ బాధ్యతలు చేపట్టినప్పుడు 2022 నాటికల్లా దేశంలో ప్రతి భారతీయ కుటుంబానికీ ఇళ్లు ఉండేలా చూడటం తన కల అని చెప్పారు. ఇప్పటివరకు 'ప్రధానమంత్రి ఆవాస్ యోజన -పట్టణ ప్రాంతం ( పిఎంఎవై (యు))' కింద కోటీ పది లక్షల ఇళ్ళు మంజూరయ్యాయి. అదే విధంగా దాదాపు రెండు కోట్ల గ్రామీణ ఇళ్ల నిర్మాణం జరిగింది.

వేగంగా పెరుగుతున్న పట్టణీకరణతో భారతదేశపు నిర్మాణ అవసరాలు కూడా మారుతున్నాయి. ఈ అవసరాల కోసం అత్యాధునిక, ప్రత్యామ్నాయ సాంకేతిక నవకల్పనలు అనివార్యమవుతున్నాయి. ఇప్పుడు ప్రభుత్వం మన్నికైన, అన్ని వాతావరణాలకూ తట్టుకోగల, చౌకగా అందుబాటులో ఉండే, సురక్షితమైన ఇళ్ళ నిర్మాణానికి పనికొచ్చే సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకుంటోంది.

2021వ సంవత్సరపు తొలినాడే ప్రధాన మంత్రి "ప్రపంచ గృహనిర్మాణ సాంకేతిక పరిజ్ఞాన సవాలు (జి.హెచ్.టి.సి) కింద ఆరు రాష్ట్రాలలో తేలికపాటి ఇళ్ళ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు.

ఈ తేలికపాటి ఇళ్ళ ప్రాజెక్టులు అంతర్జాతీయంగా రుజువైన సాంకేతిక పరిజ్ఞానాలను వాడుకుంటూ ఒక సరికొత్త వ్యవస్థకు దారితీస్తాయి. దీనివలన చౌకగా, పర్యావరణహితమైన, వేగవంతమైన నిర్మాణం జరుగుతుంది.

## అంతర్జాతీయ గృహనిర్మాణ సాంకేతిక పరిజ్ఞాన సవాలు - భారత్ (జి.హెచ్.టి.సి-ఐ), నూతన:

గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ చొరవతో చేపట్టిన జి.హెచ్.టి.సి-ఐ లక్ష్యం ప్రపంచం నలుమూలలా అందుబాటులో ఉన్న అనేక నిర్మాణ రంగ సాంకేతిక పరిజ్ఞానాలను గుర్తించి సుస్థిరమైన, పర్యావరణ అనుకూల, విపత్తులను తట్టుకోగలిగే వాటిని వాడుకోవటం. అంతర్జాతీయంగా అందుబాటులో ఉన్న అత్యుత్తమ నిర్మాణ సాంకేతిక పరిజ్ఞానాలను నిరూపించుకోవాల్సిందిగా సవాలు చేసేలా వాడుకోవాలనేది జిహెచ్ టిసి-ఐ కోరిక. దాని లక్ష్యం వెంటనే చేరటానికి అనువైన ఇళ్ళను తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో, అత్యుత్తమ నాణ్యతతో, సుస్థిరంగా నిర్మించి చూపటం. భవిష్యత్తుకు తగిన సాంకేతిక పరిజ్ఞానాలను కనుక్కోవటానికి అవసరమైన పరిశోధక వాతావరణాన్ని దేశంలో కల్పించటం కూడా ఈ సవాలు లక్ష్యం. జి.హెచ్.టి.సి - ఇండియా-2019 లో 54 సాంకేతిక పరిజ్ఞానాలను ఖరారు చేశారు. ప్రస్తుతం దేశంలో ఆరు విశిష్టమైన నిర్మాణ పరిజ్ఞానాలను వాడుకుంటూ తేలికపాటి ఇళ్లని ర్మాణం సాగుతోంది.

వినూత్న గృహనిర్మాణ సాంకేతిక పరిజ్ఞానాల మీద నూతన: (భారతీయ గృహనిర్మాణానికి నూతన, చౌక, నిరూపిత, పరిశోధక నవకల్పిత పరిజ్ఞానం) అనే సర్టిఫికెట్ కోర్సు 2019 లో ప్రారంభమైంది. ఇది వృత్తినిపుణులకు తాజాగా ప్రపంచవ్యాప్తంగా గృహనిర్మాణానికి వాడుతున్న ముడిసరకును, పరిజ్ఞానాన్ని పరిచయం చేయటానికే కాకుండా అత్యాధునిక సామగ్రి గురించి, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, పనితీరు గురించి, నిర్మాణ పద్ధతుల గురించి అవగాహన పెంచుతుంది. దీనివలన వృత్తినిపుణులు వీటిని ఆచరణలో వినియోగించుకుంటారు.

> "విధానపరమైన మార్పులేవీ లేకుండా కొనసాగేవి మనకెన్నో ఉన్నాయి. గృహనిర్మాణం కూడా సరిగ్గా అలాంటిదే. మేం మార్చాలని నిర్ణయించుకున్నాం, మనం మెరుగైన పరిజ్ఞానం ఎందుకు వాడుకోకూడదు? మన నిరుపేదలకు మన్నికైన ఇళ్ళు ఎందుకుండకూడదు? త్వరగా ఎందుకు కట్టకూడదు? ప్రభుత్వ మంత్రిత్వశాఖలకు భారీ నిర్మాణాలు అవసరం లేదు. అంకుర సంస్థల లాగా సరళంగా, సరిపోయేలా ఉండటం ముఖ్యం"
>
> – ప్రధాని నరేంద్ర మోదీ

### ఆరు ప్రదేశాలు, ఆరు సాంకేతిక పరిజ్ఞానాలు



ఇండోర్ లో తేలికపాటి ఇళ్ళనిర్మాణ ప్రాజెక్ట్ చైనా వారి ముందుగా సిద్ధం చేసిన శాండ్ విచ్ పానెల్ వ్యవస్థ (Pre-fabricated Sandwich Panel System')ను వాడుకుంటుంది.



రాజ్ కోట్ లో తేలికపాటి ఇళ్ళనిర్మాణ ప్రాజెక్ట్ ను ఫ్రాన్స్ లో రూపొందిన ఏకశిలా కాంక్రీట్ నిర్మాణ వ్యవస్థ (Monolithic Concrete Construction System') తో చేపడతారు.



ఫిన్లాండ్, అమెరికా నుంచి వచ్చిన "ముందుగా పోతపోసిన కాంక్రీట్ నిర్మాణ వ్యవస్థ"('Precast Concrete Construction System') ను చెన్నైలో వాడుకుంటారు.



రాంచి లో తేలికపాటి ఇళ్ళ నిర్మాణ ప్రాజెక్ట్ కోసం జర్మనీ వారి "3డి వాల్యుమెట్రిక్ ప్రీకాస్ట్ కాంక్రీట్ కన్‌స్ట్రక్షన్ సిస్టమ్" (3D Volumetric Precast Concrete Construction System)వాడతారు.



అగర్తలాలో న్యూజిలాండ్ కు చెందిన "స్ట్రక్చరల్ స్టీల్ ఫ్రేమ్ విత్ లైట్ గేజ్ స్టీల్ ఇన్ ఫిల్ పానెల్స్" ('Structural Steel Frame with Light Gauge Steel Infill Panels)వ్యవస్థ వాడతారు.



లక్నో లో కెనడా నుంచి వచ్చిన "పివిసి స్టే ఇన్ ప్లేస్ ఫామ్ వర్క్ సిస్టమ్" ('PVC Stay In Place Formwork System' ) ను వాడుకుంటారు

ఈ ప్రాజెక్టులు 12 నెలల్లోనే చేరటానికి వీలయ్యే ఇళ్ళను అందిస్తాయి. తేలికపాటి ఇళ్ళ ప్రాజెక్టుల కింద కట్టే ఇళ్ళ పరిమాణం ప్రస్తుతం పిఎంఎవై (యు) మార్గదర్శకాలకు అనుగుణంగా ఉంటాయి. సుమారు 1000 ఇళ్ళు ఉన్న ఈ ప్రాజెక్ట్ స్థలంలోనే అంతర్గత రహదారులు, నడకదారులు, ఉమ్మడి పచ్చదన ప్రాంతం, ప్రహరీ గోడ, నీటి సరఫరా, మురుగునీటి శుద్ధి, పారుదల, వాననీటి నిల్వ, సౌరవిద్యుత్, విద్యుదీకరణ లాంటి మౌలిక సదుపాయాలుంటాయి. ■

# గణతంత్ర దినోత్సవ చిత్రమాలిక





జాతీయ యుద్ధ స్మారకం వద్ద అమరవీరులకు ప్రధాని నరేంద్ర మోదీ శ్రద్ధాంజలి ఘటిస్తున్న దృశ్యం



72వ గణతంత్ర దినోత్సవాల్లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ప్రధాని నరేంద్ర మోదీ





గణతంత్ర వేడుకలలో రఫేల్ యుద్ధ విమానం (మధ్యలో) తొలిసారి పాల్గొన్న దృశ్యం

72వ గణతంత్ర వేడుకల కవాతు తిలకించేందుకు క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి


గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ప్రసంగం వినేందుకు క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి



ఒంటెలపై సరిహద్దు భద్రత దళం (బిఎస్ఎఫ్)



గణతంత్ర వేడుకల విహంగ వీక్షణం



నేషనల్ కేడెట్ కోర్ (ఎన్.సి.సి) బాలికల కవాతు దృశ్యం



గణతంత్ర వేడుకలలో పాల్గొన్న తొలి యుద్ధవిమాన మహిళా ఫ్లైట్ లెఫ్టినెంట్ భావనాకాంత్



నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్ (ఎన్.ఎస్.జి) దళ కవాతు




సమాచార-ప్రసార మంత్రిత్వశాఖ శకటం



రాజ్‌పథ్‌లో విద్యార్థుల ప్రదర్శన




ఉత్తర్ ప్రదేశ్ శకటం




బయో టెక్నాలజీ శాఖ శకటం




సాంస్కృతిక శాఖ శకటం




సి.ఆర్.పి.ఎఫ్ శకటం




గణతంత్ర వేడుకల్లో తొలిసారి లద్దాఖ్ కేంద్రపాలిత ప్రాంత శకటం

# 1 దేశం 1 ఒప్పందం 1 సేవ




# సమైక్య భారత నిర్మాణం దిశగా కదులుతూ

సామాన్య ప్రజల సాధారణ జీవితమైనా, వాళ్ల జీవితాలను సౌకర్యవంతం చేసినా, ప్రతిష్ఠాకరమైన దార్శనిక ఆలోచనతో భారతదేశాన్ని సమైక్యం చేయటానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. 'ఒక దేశం -ఒక గ్యాస్ గ్రిడ్' సృష్టించే దిశలో ప్రధాని నరేంద్ర మోదీ కొచ్చి-మంగళూరు సహజ వాయువు పైప్ లైన్ ను ప్రారంభించారు. అదే విధంగా 2020 డిసెంబర్ లో 'ఒకే దేశం, ఒకే మొబిలిటీ కార్డ్' సేవ ప్రారంభిస్తూ ఢిల్లీ మెట్రో మార్గంలో దేశపు తొలి డ్రైవర్ రహిత రైలును, జమ్ము, కశ్మీర్ ప్రజలందరికీ అందేలా 'పిఎం జయ్ సెహత్' పథకాన్ని ప్రారంభించారు..

'ఒకే దేశం-ఒకే రేషన్ కార్డ్, ఒకే దేశం-ఒకే పరీక్ష, ఒకే దేశం-ఒకే పన్ను' తరువాత ప్రభుత్వం ఇప్పుడు 'ఒకే దేశం-ఒకే గ్యాస్ గ్రిడ్, ఒకే దేశం-ఒకే మొబిలిటీ కార్డ్' ప్రవేశపెట్టింది. జనవరి 5న ప్రధాని నరేంద్ర మోదీ 450 కిలో మీటర్ల పొడవున్న కొచ్చి-మంగుళూరు సహజవాయు పైప్ లైన్ ను జాతికి అంకితం చేశారు. ఈ ప్రాజెక్ట్ ప్రధాన మంత్రి 'ఒకే దేశం-ఒకే గ్యాస్ గ్రిడ్' లో భాగం. నిరుడు కేంద్ర బడ్జెట్ లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దీన్ని ప్రకటించారు. దీని ద్వారా ప్రభుత్వం దేశమంతటా ఒకే విధమైన గ్యాస్ ధర పెట్టాలని చూస్తోంది. ప్రాజెక్ట్ ప్రారంభం సందర్భంగా ప్రధాని ఇంధన రంగంలో ప్రభుత్వపు ఆలోచనా విధానాన్ని వెల్లడిస్తూ ఇంధన వినియోగంలో ఒడిదుడుకులు లేని సహజ వాయువు సరఫరా వాటాను రెట్టింపు చేస్తామన్నారు. అదే విధంగా గ్యాస్ పైప్ లైన్ గ్రిడ్ ద్వారా దేశం మొత్తాన్ని అనుసంధానం చేసి ప్రజలకు, పరిశ్రమలకు అందుబాటు ధరలో ఇంధనాన్ని అందజేస్తామన్నారు.



> ఒడిదుడుకులు లేని సరఫరాతో అందుబాటు ధరలో సుస్థిర ఇంధనం ఇచ్చేందుకు కృషి చేస్తున్నాం. 2014 వరకు దేశంలో 14 కోట్ల ఎల్.పి.జి కనెక్షన్లున్నాయి. గత ఆరేళ్లలో అంతే సంఖ్యలో కొత్త కనెక్షన్లు ఇచ్చాం. 'ఉజ్వల యోజన' లాంటి పథకం వల్ల దేశంలో 8 కోట్లకు పైగా పేద కుటుంబాలు వంట గ్యాస్ వాడుకుంటున్నాయి. అదే విధంగా దేశవ్యాప్తంగా ఎల్.పి.జి ప్రాథమిక సదుపాయాలు బలపడ్డాయి.
>
> -ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

## ప్రధాని ప్రసంగంలో ముఖ్యాంశాలు

- ప్రభుత్వం ముందెన్నడూ లేనంతగా జాతీయ రహదారులు, రైల్వేలు, మెట్రో, విమానయానం, నీరు, డిజిటల్, గ్యాస్ అనుసంధానం మీద ప్రత్యేక దృష్టి సారిస్తూ ఆర్థికాభివృద్ధికి పాటుపడుతోంది. ఈ పైప్ లైన్ రూ. 3000 కోట్లతో రూపుదిద్దుకుంది.
- సహజవాయువు పైప్ లైన్ నెట్ వర్క్ ను 5-6 ఏళ్లలో రెట్టింపు చేసి 32 వేల కిలో మీటర్లు చేయబోతున్నారు. గుజరాత్ లో సౌర, పవన విద్యుత్ కలిపి ప్రపంచం లోనే అతిపెద్ద హైబ్రిడ్ పునరుత్పాదక ఇంధన ప్లాంట్ పని సాగుతోంది.
- గత ఆరేళ్లలో సి.ఎన్.జి స్టేషన్ల సంఖ్య 900 నుంచి 1500 అయింది. ఇప్పుడు దాన్ని 10,000 చేయటం లక్ష్యం. 2014 దాకా 25 లక్షల ఇళ్లకు పైప్స్ ల ద్వారా గ్యాస్ అందుతుండగా ఇప్పుడది 72 లక్షల ఇళ్లకు పెరిగింది.
- పైప్ లైన్ వలన కేరళ, కర్నాటకల్లో 700 సి.ఎన్.జి స్టేషన్ల ఏర్పాటుకు వీలవుతుంది. దానివల్ల మరో 21 లక్షల ఇళ్లకు గ్యాస్ పైపుల ద్వారా అందుతుంది.



## 1 దేశం గ్యాస్ గ్రిడ్

- పథకం ప్రధాన లక్ష్యం దేశంలో ఇంటింటికీ వంట గ్యాస్ అందించటం. అలాగే వాహనాలకు సి.ఎన్.జి సరఫరా. వంట గ్యాస్ అందని అన్ని ప్రాంతాలకూ దీనివల్ల ప్రయోజనం కలుగుతుంది.
- గ్యాస్ పంపిణీ వ్యవస్థకు పైప్ లైన్ ఆధారమవుతుంది. సి.ఎన్.జి ఆధారిత రవాణా వ్యవస్థకు కూడా పనికొస్తుంది. 'ఒకే దేశం- ఒకే గ్యాస్ గ్రిడ్' వలన ఒడిదుడుకులు లేని గ్యాస్ అంది ప్రజల ఆరోగ్యం మెరుగై వైద్యం ఖర్చులు తగ్గుతాయి. స్వచ్ఛమైన గాలి వలన పర్యాటకులు ఆకర్షితులవుతారు.
- 'ఒకే దేశం-ఒకే గ్యాస్ గ్రిడ్' ఎరువుల కర్మాగారాలకు ఇంధనం అందిస్తుంది. తక్కువ ధరకు ఎరువు తయారై రైతులు లాభపడతారు. అది ఎరువుల కంపెనీ అయినా, పెట్రో కెమికల్ అయినా, విద్యుదుత్పత్తి అయినా దీనివల్ల లాభపడి ఉద్యోగావకాశాలు లభిస్తాయి.

## కల సాకారం 1 దేశం మొబిలిటీ కార్డ్

- 2020 డిసెంబర్ 28న భారతదేశపు తొలి డ్రైవర్ రహిత ఢిల్లీ మెజెంటా (Magenta) లైన్ మెట్రో రైలును ప్రధాని ప్రారంభించారు. ఈ ఘనత సాధించిన కొద్ది దేశాల్లో భారత్ కూడా చేరింది. దేశంలోని అన్ని రకాలా రవాణా మార్గాల కోసం ప్రధాని 'ఒకే దేశం-ఒకే మొబిలిటీ కార్డ్' ను కూడా ఆవిష్కరించారు.

**ప్రధాని ఇలా అన్నారు:**

"పట్టణీకరణను ఒక సవాలుగా చూడకూడదు. దేశంలో మెరుగైన మౌలిక సదుపాయాలు సమకూర్చి మెరుగైన జీవనాన్ని పెంచటానికి ఇదొక అవకాశంగా భావించాలి."

### ప్రధాని ప్రసంగంలో ముఖ్యాంశాలు

- దేశాన్ని భవిష్యత్ అవసరాలకు తగినట్టుగా సిద్ధం చేయటం పరిపాలనలో ముఖ్యమైన బాధ్యత.
- 2014 లో 5 నగరాలకు మాత్రమే మెట్రో రైలు ఉండేది. ఇప్పుడు 18 నగరాల్లో అందుబాటులోకి వచ్చింది. 2025 నాటికి 25కు పైగా నగరాలకు విస్తరించబోతున్నాం.
- 2014 లో 248 కిమీ మెట్రో మార్గం ఉంటే, ఇప్పుడు 700 కిమీ దాటింది. 1700 కిమీ కి పెంచే ప్రయత్నంలో ఉన్నాం.
- ఢిల్లీ-మీరట్ మధ్య రాపిడ్ రైల్ పని నడుస్తోంది.


## ‘ఒకే దేశం, ఒకే సేవ’ దిశలో సాగుతూ




- ‘ఒకే దేశం, ఒకే రేషన్ కార్డు’: తరుచూ ఊళ్ళు మారుతూ ఉండే పౌరులు స్వేచ్ఛగా తమ రేషన్ కార్డును దేశంలో ఎక్కడికైనా తీసుకుపోవచ్చు. కొత్త వ్యవసాయ సంస్కరణల నేపథ్యంలో, ఇ-నామ్ లాంటి సౌకర్యాలతో దేశం ఇప్పుడు ‘ఒకే దేశం-ఒకే వ్యవసాయ మార్కెట్’ వైపు సాగుతోంది.



- గ్యాస్ సరఫరా ఒక కల మాత్రమే అనుకునే మారుమూల ప్రాంతాలకు కూడా ‘ఒకే దేశం-ఒకే గ్యాస్ గ్రిడ్’ ద్వారా నిరంతరం సరఫరా జరుగుతుంది. ‘ఆయుష్మాన్ భారత్’ ద్వారా లక్షలాది మంది “ఒకే దేశం-ఒకే ఆరోగ్య బీమా పథకం” కింద దేశంలో ఎక్కడైనా ప్రయోజనం పొందగలుగుతున్నారు.




- “ఒకే దేశం-ఒకే ఫాస్టాగ్” వలన హైవేల మీద ప్రయాణం సాఫీగా సాగిపోయే వీలుకలిగింది. “ఒకే దేశం-ఒకే పన్ను” అనే జి.ఎస్.టి వలన రకరకాల పన్నులు మాయమై పరోక్షపన్నుల్లో ఏకరూపత సాధించగలిగాం. అదే విధంగా “ఒకే దేశం-ఒకే విద్యుత్ గ్రిడ్” ద్వారా దేశమంతా తగినంత విద్యుత్ నిరంతరం అందుతుంది.



- ‘‘ఒకే దేశం-ఒకే పరీక్ష” వలన వేరు వేరు ప్రభుత్వ ఉద్యోగాలకు వేరు వేరు పరీక్షలు రాయాల్సిన పరిస్థితి నుంచి విముక్తి కలిగింది.

## జమ్ము, కశ్మీర్ లో 21 లక్షల కుటుంబాలకు రూ. 5 లక్షల వరకు ఉచిత చికిత్స

- ‘ఆయుష్మాన్ భారత్ పిఎం జే సెహత్’ ను జమ్ముకశ్మీర్ లో ఆయుష్మాన్ భారత్ పిఎం జే తరహాలోనే ప్రారంభించారు. ఇది 50 కోట్ల మందికి ఐదేసి లక్షల రూపాయల వరకు ఆరోగ్య ఖర్చులు భరించటానికి పనికొస్తుంది.
- ప్రస్తుతం 6 లక్షల కుటుంబాలకు అందుతున్న పథకం, సెహత్ పథకం అమలు తరువాత మొత్తం 21 లక్షల కుటుంబాలకూ వర్తిస్తుంది.
- రూ. 5 లక్షల వరకు ఉచిత చికిత్స అందుబాటులోకి రావటం వలన ప్రజల జీవనం సులువవుతుంది.

“ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసిన జమ్ము, కశ్మీర్ ప్రజలను అభినందిస్తున్నాను. వాజ్ పాయ్ గారు మమ్మల్ని ఎప్పుడూ ఇన్సానియత్ (మానవత్వం). జమూయత్ (ప్రజాస్వామ్యం), కశ్మీరియత్ ( కశ్మీర్ ప్రజల గుర్తింపు) అనే సూత్రాల మీద పని చేయమని చెప్పేవారు. జమ్ము, కశ్మీర్ ప్రజల అభివృద్ధే మా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం.”

-ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ




# నేషనల్ కామన్ మొబిలిటీ కార్డ్

- ఏ ప్రజా రవాణా వ్యవస్థ అయినా సరే ప్రయాణీకులకు సమీకృతంగా వాడుకునే వెసులుబాటు కల్పిస్తుంది ‘నేషనల్ కామన్ మొబిలిటీ కార్డ్’.
- అన్ని రూపే డెబిట్ కార్డులనూ ‘నేషనల్ కామన్ మొబిలిటీ కార్డు’గా వాడుకునేట్టు మార్చాలని ఆర్థిక సేవల శాఖ ఆదేశించింది.
- గేట్ల దగ్గరే డబ్బు వసూలు చేసే యంత్రాలను చిన్న చిన్న సంస్థలు కూడా తయారుచేసేలా భారత ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ ఒక నమూనా సిద్ధం చేస్తోంది.
- ‘నేషనల్ కామన్ మొబిలిటీ కార్డు’ అమలు చేస్తున్న తొలి మెట్రో స్టేషన్ గా ఎయిర్ పోర్ట్ ఎక్స్ ప్రెస్ లైన్ నిలిచింది.
- 1.1 కోటికి పైగా ఉన్న రూపే డెబిట్ కార్డ్ దారులు ఎయిర్ పోర్ట్ ఎక్స్ ప్రెస్ లైన్ లో వాటిని వాడవచ్చు.
- ఎస్.బి.ఐ, అలహాబాద్ బ్యాంక్, కెనరా బ్యాంక్, యుబిఐ, యూకో, ఐడిబిఐ, బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్ తదితర 23 బ్యాంకులు గత 18 నెలల్లో జారీచేసిన రూపే కార్డులు ఎన్.సి.ఎం.సి గా వాడుకోవచ్చు.
- 2022 నాటికి ఢిల్లీ మెట్రో నెట్ వర్క్ అంతటా ఎన్.సి.ఎం.సి సౌకర్యం వర్తిస్తుంది. ■

# ఆకాంక్ష, ఉత్సాహం
# తొణికిసలాడే నవభారతం

స్వామి వివేకానంద ఆదర్శాలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం దేశంలోని యువత మద్దతుతో స్వయంసమృద్ధ, నవ భారత నిర్మాణానికి కృషి చేస్తోంది.












"యువతరం, ఆధునిక తరం పైనే నా విశ్వాసం. వారి నుంచే భవిష్యత్ కార్మిక శక్తి ఉద్భవిస్తుంది''. స్వామి వివేకానంద వ్యక్తీకరించిన ఈ ఆలోచనలనే మరింత ముందుకు నడుపుతూ యువత తమలోని ప్రతిభ, కలలకు అనుగుణంగా స్వేచ్ఛగా ఎదిగేందుకు అవకాశాలు కల్పించే నవభారత నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇందుకు అవసరమైన సానుకూల వాతావరణం, వ్యవస్థను ఏర్పాటు చేస్తోంది. విద్యా, సామాజిక వ్యవస్థలు, చట్టపరమైన అవసరాలు ఏవైనా అన్నింటికీ ఈ అంశాలనే కీలక లక్ష్యాలుగా చేసుకుని ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూడా ''నవ భారత యువత అంటే ఉత్సుకత, ఉత్సాహం, శక్తి. ఈ లక్షణాలు నిరంతరం పొంగిపొరలే యువతలోని నైపుణ్యాలు, బలాలు పునాదిగా మా నవభారత కల సాకారం అవుతుంది" అన్నారు.

ప్రతీ ఏడాది జనవరి 12వ తేదీన స్వామి వివేకానంద జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా పాటిస్తారు. జనవరి 12వ తేదీ నుంచి 16వ తేదీ మధ్యలో జాతీయ యువజనోత్సవం నిర్వహిస్తారు. యువజన దినోత్సవం పాటించాలన్నది ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మనసులో పుట్టిన ఆలోచన. దేశంలోని యువత అందరూ ఒక వేదికపై చేరి తమలోని శక్తి సామర్థ్యాలు ప్రదర్శించేందుకు అవకాశం కల్పించడం; తమలోని సామాజిక, సాంస్కృతిక ప్రత్యేకతలను పరస్పరం తెలియచేసుకోగల ఒక మినీ భారత వేదిక సృష్టించడం ఈ జాతీయ యువజనోత్సవం లక్ష్యం. ''యువత- నవ భారత ఉత్సాహం'' (''యువ- ఉత్సాహ్ నయే భారత్ కా'') అనేది ఈ ఏడాది యువజనోత్సవ థీమ్. నవభారత వేడుకలను యువత సజీవం చేస్తారని దీని అర్థం. అలాగే జాతీయ సమైక్యత, సామాజిక సామరస్యం, సహోదర భావం, ధైర్యం, సాహసం అన్నింటినీ ఇది ప్రోత్సహిస్తుంది. ''ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్'' ఆలోచన, స్ఫూర్తి, సారాన్ని ప్రచారం చేయడమే దీని మౌలిక ఉద్దేశం.

# స్వయం సమృద్ధ భారత్ సాధన కోసం యువత ఆకాంక్షల సాధన

| స్వయం వేదిక | గైన్ స్కీమ్ | డిజిటల్ గ్రంథాలయం |
|---|---|---|
| **1.6** కోట్ల యూజర్ల మైలురాయి<br>**3605** కోర్సులు | **800** మంది ప్రొఫెసర్లతో<br>**2101** కోర్సుల నిర్వహణ | **70**కి పైగా భాషల్లో<br>**30** లక్షల మంది రచయితల<br>**కోటి** పుస్తకాలు ఉచితం |

- ఇంప్రింట్ ఇండియా-1 & 2 కింద అందిన 2612 ప్రతిపాదనలు; అమలులో 142 ప్రాజెక్టులు
- స్కిల్ ఇండియా కార్యక్రమం కింద ప్రతీ ఏడాది కోటి మందికి పైగా యువతకు శిక్షణ
- దేశవ్యాప్తంగా 580కి పైగా ఉద్యోగ పాత్రల్లో శిక్షణకు 22,500కి పైబడి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు; ప్రతీ జిల్లాలోనూ ప్రధానమంత్రి కౌశల్ కేంద్రాల ఏర్పాటు
- సుమారు 5,000 ఐటిఐల ఏర్పాటు; 2015 సంవత్సరంతో పోల్చితే వాటి సామర్థ్యం 85.5% లేదా 34.63 లక్షలకు పెంపు
- స్ట్రైవ్ కింద కొత్త కార్యక్రమాలు, ప్రధాన విజయాలు: పనితీరు ఆధారిత గ్రాంట్ ఒప్పందాలపై 244 ఐటిఐలు సంతకం
- 21వ శతాబ్దికి చెందిన నైపుణ్యాల కోసం విమర్శనాత్మకమైన ఆలోచనలను ప్రోత్సహించనున్న కొత్త విద్యావిధానం; 2030 నాటికి పాఠశాల విద్యలో నూరు శాతం స్థూల నమోదు నిష్పత్తి (జిఇఆర్) సాధన
- గిరిజన ప్రాంతాల్లో విద్యా మౌలిక వసతుల ప్రోత్సాహానికి 566 కొత్త ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుకు అనుమతులు మంజూరు
- దివ్యాంగుల కోసం 54,000 ర్యాంప్ లు; 50,000 ప్రత్యేక మరుగుదొడ్ల నిర్మాణం
- వివిధ విశ్వవిద్యాలయాలు, 7 ఐఐటిలు, 7 ఐఐఎంలు, 14 ఐఐఐటిలు, 1 నిట్, 103 కేంద్రీయ విద్యాలయాలు, 62 నవోదయ విద్యాలయాలు ప్రారంభం.
- ప్రధానమంత్రి రీసెర్చ్ ఫెలోషిప్ కింద 5 సంవత్సరాల కాలపరిమితికి నెలకి 70-80 వేల స్కాలర్ షిప్ ల మంజూరు; పిహెచ్ డి, పరిశోధన కోసం రూ. 2 లక్షల వార్షిక గ్రాంట్ మంజూరు
- అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా అన్ని వృత్తి విద్యల్లోనూ పరీక్షలు నిర్వహించనున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ
- అత్యున్నత సామర్థ్యాలు గల ఉపాధ్యాయులను తయారు చేయడానికి శిక్షణపై ప్రత్యేకంగా దృష్టి, 20 విద్యాసంస్థలకు ఇన్ స్టిట్యూట్స్ ఆఫ్ ఎక్సలెన్స్ హోదా ఇస్తూ ప్రకటన
- రాబోయే 5 సంవత్సరాల కాలానికి 4 కోట్ల మంది పైగా షెడ్యూల్డు కులాల విద్యార్థులకు రూ. 59,000 కోట్లకు పైగా పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ లకు ప్రభుత్వం అనుమతి
- ప్రీమెట్రిక్ స్కాలర్ షిప్ ల కోసం తల్లిదండ్రుల ఆదాయ పరిమితిని ఒబిసి విద్యార్థుల తల్లిదండ్రులకు రూ. 44,500 నుంచి రూ. 2.5 లక్షలకు, షెడ్యూల్డు కులాల విద్యార్థులకు రూ. 2 లక్షల నుంచి రూ. 2.5 లక్షలకు పెంపు
- క్రీడా బోధన, శిక్షణను ప్రోత్సహించే తొలి విద్యాసంస్థ నేషనల్ స్పోర్ట్స్ విశ్వవిద్యాలయం మణిపూర్ లో ఏర్పాటు
- పారా అథ్లెట్ల కోసం గుజరాత్ లోని గాంధీనగర్ లో ప్రపంచ శ్రేణి వసతులతో తొలి శిక్షణ కేంద్రం ఏర్పాటు
- ఆస్ట్రేలియాలో 2018లో జరిగిన కామన్వెల్త్ క్రీడల్లో అద్భుత, చారిత్రక ప్రతిభ ప్రదర్శించి 66 మెడల్స్ గెలుచుకున్న భారత క్రీడాకారులు
- ప్రతిభావంతులైన విద్యార్థులకు 8 సంవత్సరాల పాటు ఏడాదికి రూ. 5 లక్షల సహాయం
- 2018 జనవరిలో తొలి ఖేలో ఇండియా స్కూల్ గేమ్స్ ప్రారంభం; 29 రాష్ట్రాలు, 7 కేంద్రపాలిత ప్రాంతాల నుంచి పాల్గొన్న 3,507 మంది క్రీడాకారులు
- రూ. 1,756 కోట్ల వ్యయంతో ఖేలో ఇండియా కార్యక్రమం పునర్నిర్మాణం

**స్కిల్ మ్యాపింగ్**

అంతర్జాతీయ నైపుణ్యాల రాజధానిగా తయారుకావడానికి 15 దేశాల్లో ఆరోగ్య సంరక్షణ పనివారి అవసరాలను మ్యాపింగ్ చేస్తున్న ప్రభుత్వం



**ఉపాధి అవకాశాలకు ఉత్తేజం**

**41,838** 7 సంవత్సరాల కాలపరిమితికి 3 సంవత్సరాల పాటు వరుసగా పన్ను ప్రయోజనాలు అందించేందుకు దేశవ్యాప్తంగా స్టార్టప్ ల గుర్తింపు

ఉద్యోగులుగా పని చేస్తున్న ప్రమోటర్లకు ఇఎస్ఒపి లు జారీ చేయడానికి స్టార్టప్ లకు అనుమతి

**విద్యా వ్యవస్థలో సాధికారత**

**60** అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలకు గ్రేడ్ల వారీగా స్వయంప్రతిపత్తి మంజూరు చేసిన యుజిసి



# జాతీయ యువజనోత్సవం 2021

**దేశ యువతను ఉత్తేజితం చేస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వారికి అంకితం చేసిన కవిత**

# ఈ ఆకాశం సరిపోదు...


ప్రధాన మంత్రి పద్య పఠనం వినేందుకు ఈ క్యుఆర్ కోడ్ స్కాన్ చేయండి

వారికి నాపై చిన్నచూపు,
వారికి నాపై చిన్నచూపు
నా పయనంలో లోపం ఉందని
వారికి నా పయనంలో లోపం ఉందని
చిన్నచూపు
కానీ, నా పయనానికి ఆకాశం సరిపోదని నా నమ్మకం
యువత, స్వప్నాలనూ, ఆకాంక్షలనూ ఆపరాదు
వారిని స్వేచ్ఛగా, గగనంలో ఎగరనివ్వాలి
ఎందుకంటే వారి ఆలోచనలు కొత్తగా ఉంటాయి
వాటిలో శక్తి ఉంటుంది,
తేజస్సు ఉంటుంది
సూటిగా ఉంటాయి
వాటిపై గతం అనే బరువు ఉండదు
అందువల్ల వారు సవాళ్ళనూ, సమస్యలనూ
సమర్థవంతంగా ఎదుర్కొనగలుగుతారు

# దేశాన్ని విజయపథంలో నడిపిస్తున్న పరిశోధన, నవకల్పన

ప్రపంచం 21వ శతాబ్ది తొలి దశకంలోకి ప్రవేశిస్తున్న తరుణంలో భారతదేశం పరిశోధన, నవకల్పనలో కొత్త శిఖరాలను చేరింది. ఈ రోజున ఒక్క సెకండులో 100వ కోటి భాగాన్ని లెక్కించగల స్వావలంబనను భారత్ సాధించింది.




పరిశోధన, ఆవిష్కరణల విభాగంలో భవిష్యత్తుకు అవసరం అయిన వాతావరణం సృష్టించేందుకు గత ఆరు సంవత్సరాల కాలంలో భారతదేశం కొత్త గుర్తింపును సాధించింది. ఈ రోజున భారత్ ప్రపంచ నవకల్పనలో ర్యాంకింగ్ లో 50 అగ్రశ్రేణి దేశాల్లో ఒకటిగా నిలిచింది. దేశంలో మౌలిక పరిశోధనను ప్రోత్సహిస్తూ సైన్స్, ఇంజనీరింగ్ విభాగాల్లో పురోగతిని సమీక్షించే పబ్లికేషన్ల ప్రచురణలో ప్రపంచంలోని మూడు అగ్రశ్రేణి దేశాల్లో ఒకటిగా భారత్ నిలిచింది. దేశంలో పరిశ్రమలు, సంస్థల మధ్య సహకారం పటిష్ఠం చేస్తున్నారు. ప్రపంచంలోని భారీ కంపెనీలన్నీ భారతదేశంలో పరిశోధన కేంద్రాలు, వసతులు ఏర్పాటు చేస్తున్నాయి.

జనవరి 4వ తేదీన నేషనల్ మెట్రాలజీ కాంక్లేవ్ 2021లో పరిశోధన ప్రాధాన్యతను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ సైన్స్, టెక్నాలజీ విభాగంలో దేశాన్ని ముందుకు నడిపే ప్రణాళికను ఆవిష్కరించారు. "గతం నుంచి వర్తమానానికి భారతదేశం ప్రయాణాన్ని పరిశీలించినట్టయితే సైన్స్, టెక్నాలజీ రంగాల్లో భారత్ త్వరితగతిన పురోగమించింది. సైన్స్ ఆవిష్కరణకు దారి తీస్తుంది, ఆ ఆవిష్కరణ టెక్నాలజీగా పరివర్తన చెందుతుంది. టెక్నాలజీ పరిశ్రమను సృష్టిస్తుంది. కొత్త పరిశోధన కోసం పరిశ్రమ తిరిగి సైన్స్ లో పెట్టుబడులు పెడుతుంది. ఈ చక్రభ్రమణం కొత్త అవకాశాలను సృష్టిస్తుంది" అన్నారు.

నేషనల్ ఫిజికల్ లేబరేటరీ ప్లాటినం జూబ్లీ వేడుకల సందర్భంగా ఈ కాంక్లేవ్ నిర్వహించారు. ఈ సందర్భంగానే నేషనల్ అటామిక్ టైమ్ స్కేల్ ను కూడా విడుదల చేశారు. ■

## జాతీయ అటామిక్ టైమ్ స్కేల్ ప్రయోజనాలు

- జాతీయ అటమిక్ టైమ్ స్కేల్ ఒక నానో సెకండ్ లేదా సెకండులో 100వ కోటి భాగాన్ని కూడా లెక్కించగల సామర్థ్యం అందిస్తుంది.
- ఈ రోజున భారత స్టాండర్డ్ టైమ్ మూడు నానో సెకండ్ల కన్నా తక్కువ తేడాతో అంతర్జాతీయ స్టాండర్డ్ టైమ్ తో సమానంగా ఉంటుంది. దీంతో ఇస్రో సహా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలతో పని చేసే సంస్థలన్నీ ప్రయోజనం పొందుతాయి.
- అలాగే బ్యాంకింగ్, రైల్వే, రక్షణ, ఆరోగ్యం, టెలికాం వంటి ఆధునిక టెక్నాలజీ రంగాలన్నింటికీ ఇది ప్రయోజనకారి అవుతుంది.

## జాతీయ పర్యావరణ ప్రామాణిక లేబరేటరీ

- సర్టిఫైడ్ రిఫరెన్స్ మెటీరియల్ వ్యవస్థను రూపొందించుకోవడం ద్వారా లోహాలు, క్రిమిసంహారకాలు, ఫార్మా, టెక్స్ టైల్స్ రంగాలు సహా భిన్న రంగాలు నాణ్యమైన ఉత్పత్తులు తయారు చేసేందుకు భారతీయ నిర్దేశక్ ద్రవ్య సహాయపడుతుంది.
- ఈ ప్రమాణాల సహాయంతో స్థానిక ఉత్పత్తులకు ప్రపంచ గుర్తింపు సాధించేందుకు ప్రచారం చేపట్టారు.
- అంతర్జాతీయ ప్రమాణాలకు కట్టుబడడం వల్ల తయారీ రంగంలోని విదేశీ కంపెనీలు స్థానిక సరఫరా వ్యవస్థ కోసం భారత్ కు రావడానికి కృషి చేస్తాయి.

ప్రధాన మంత్రి ప్రసంగం కోసం ఈ క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేయండి




# 'వందే భారత్ ఎక్స్ ప్రెస్': వృద్ధి వేగవంతం

**దేశంలో తొలి సెమీ హైస్పీడ్ రైలు ప్రవేశపెట్టి 15 ఫిబ్రవరి, 2021 నాటికి రెండు సంవత్సరాలు పూర్తవుతోంది. ప్రారంభంలో కొన్ని బాలారిష్టాలు ఏర్పడినప్పటికీ ఇప్పుడు ఆ రైలు చక్కగా నడుస్తోంది. వేగం, పరిధి, సర్వీసు ఈ రైలు ప్రత్యేకతలు. రైల్వేల వృద్ధి, అభివృద్ధిని కొత్త శిఖరాలకు చేర్చే లక్ష్యంతో 2022 నాటికి మరో 44 వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైళ్లు ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది.**

> **''భారత రైల్వేలను మరింత వేగంగా ఆధునికీకరించే దిశగా మేం పురోగమిస్తున్నాం. ఈ అభివృద్ధి యానాన్ని మరింత ఉత్తేజితం చేస్తామని నేను మీకు హామీ ఇస్తున్నాను. భూమి, నీరు లేదా గాలి కావచ్చు; తూర్పు, పడమర, ఉత్తర, దక్షిణ భారత్ కావచ్చు; మేము 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్' మంత్రంతో అభివృద్ధి బాటలో సాగుతాం. దాన్ని మరింత ముందుకు నడుపుతాం.''**
>
> **- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ**

భారత రైల్వే గత ఆరు సంవత్సరాల కాలంలో అభివృద్ధిలో పలు మైలురాళ్లను నెలకొల్పింది. స్టేషన్లు-కంపార్ట్ మెంట్ల పరిశుభ్రత; బయో డీ గ్రేడబుల్ టాయ్ లెట్ల ఏర్పాటు; ఆహారం, పానీయాల నాణ్యత పెంపు; ఆధునిక టికెట్ బుకింగ్ వ్యవస్థ; తేజస్ ఎక్స్ ప్రెస్ లు, వందే భారత్ ఎక్స్ ప్రెస్, విస్టా డోమ్ కోచ్ లు.. ఇలా అన్నింటిలోనూ భారత రైల్వే త్వరితంగా ఆధునికం అవుతూ భారతదేశాన్ని మరింత వేగవంతమైన బాటలో నడుపుతోంది.

వందే భారత్ ఎక్స్ ప్రెస్ ట్రెయిన్ 18గా కూడా ప్రాచుర్యంలో ఉంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ''మేక్ ఇన్ ఇండియా'' విజన్ కు దీటుగా ఈ రైలులో అధిక శాతం భాగాలన్నీ భారతదేశంలోనే డిజైన్ చేసి తయారు చేస్తున్నారు. వందే భారత్ ఎక్స్ ప్రెస్ తో భారత రైల్వేల్లో సెమీ హైస్పీడ్ రైలు ప్రవేశపెట్టాలన్న "మేక్ ఇన్ ఇండియా" కల సాకారం అయింది.

# వందే భారత్ : భారతదేశ మొదటి సూపర్ ఫాస్ట్ రైలు

## న్యూ ఢిల్లీ-వారణాసి

| మొత్తం దూరం | గరిష్ఠ వేగం | ప్రయాణ కాలం |
|---|---|---|
| 752 కిలోమీటర్లు | గంటకి 160 కిలోమీటర్లు | 08 గంటలు |

## న్యూ ఢిల్లీ-జమ్ముతావి

| మొత్తం దూరం | గరిష్ఠ వేగం | ప్రయాణ కాలం |
|---|---|---|
| 577 కిలోమీటర్లు | గంటకి 160 కిలోమీటర్లు | 08 గంటలు |

**స్వీయ చోదక రైలు**

భారతదేశం లో ఇది మొదటి స్వీయ చోదక రైలు

**రీ జెనరేటెడ్ బ్రేక్ టెక్నిక్**

30% విద్యుచ్ఛక్తి ఆదా




**లైటింగ్ వ్యవస్థ**

రెండు విధాలుగా లైటింగ్ ఏర్పాటు చేశారు. కంపార్ట్ మెంట్ లో ప్రతీ ఒక్కరికీ వేర్వేరు లైటింగ్, ప్రతీ సీటు మీద మరో లైటు

**దివ్యాంగులకి ప్రత్యేక ఏర్పాట్లు**

ప్రయాణంలో దివ్యాంగులు ఎలాంటి ఇబ్బందికి గురి కాకుండా ఉండేందుకు వారి సౌకర్యం కోసం రైలులో ప్రత్యేక ఏర్పాట్లుంటాయి.

## జోరందుకుంటున్న భారత రైల్వే

508 కిలో మీటర్ల నిడివి గల ముంబై-అహ్మదాబాద్ బులెట్ రైలు ప్రాజెక్టు 2023 నాటికి పూర్తి చేయాలన్నది ప్రభుత్వ సంకల్పం. ఈ బులెట్ రైలు ప్రాజెక్టు పూర్తయినట్టయితే ముంబై-అహ్మదాబాద్ మధ్య ప్రయాణ కాలం రెండు గంటలకి తగ్గిపోతుంది. ఈ రైలు గంటకి 300 కిలో మీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. భారత రైల్వే నెట్ వర్క్ అతి పెద్దది. రోజూ లక్షలాది మంది దీన్ని ఉపయోగించుకుంటారు. దేశంలో రైళ్ల వేగం పెంచాలని ప్రభుత్వం కట్టుబాటుతో ఉంది. ప్రస్తుతం జపాన్ కు చెందిన షింకసెన్, ఫ్రాన్స్ కు చెందిన టిజివి వ్యవస్థలు గంటకి 300 కిలో మీటర్ల వేగంతో రైళ్లు నడుపుతున్నాయి. జాతీయ రైల్వే ప్రణాళికలో భాగంగా 2024 నాటికి కొన్ని కీలక ప్రాజెక్టుల అమలు వేగవంతం చేయడానికి విజన్ 2024 ఆవిష్కరించారు.

అవి:-

- రద్దీ అధికంగా ఉండే రూట్లలో బహుళ ట్రాకింగ్ వ్యవస్థ
- ఢిల్లీ-హౌరా, ఢిల్లీ-ముంబై రూట్లలో వేగం గంటకి 160 కిలో మీటర్లకి పెంపు
- ఇతర గోల్డెన్ క్వాడ్రిలాటరల్-గోల్డెన్ డయాగ్నల్ (జిక్యు/జిడి) రూట్లన్నింటిలో రైళ్ల వేగం గంటకి 130 కిలో మీటర్లకి పెంపు
- అన్ని జిక్యు/జిడి రూట్లలో లెవెల్ క్రాసింగ్ ల తొలగింపు
- పలు హైస్పీడ్ రైల్ కారిడార్ల గుర్తింపు; ఢిల్లీ-వారణాసి హైస్పీడ్ రైలు మార్గంపై కొనసాగుతున్న సర్వే
- సరకు రవాణా రైళ్ల సగటు ప్రయాణ వేగం గంటకి 22 కిలో మీటర్ల నుంచి గంటకి 50 కిలో మీటర్లకి పెంపు



# స్వయం సమృద్ధ భారత్, శక్తివంతమైన భారత్

**గత ఆరేళ్ల కాలంలో రైల్ నెట్ వర్క్ పై పెట్టిన శ్రద్ధ భారతీయ రైల్వేల వేగం, పరిధి రెండింటినీ పెంచింది. అత్యుత్తమ టెక్నాలజీ ఉపయోగించి ట్రాక్ లు నిర్మించడం ద్వారా హైస్పీడ్ రైళ్లు ప్రవేశపెట్టే దిశగా భారతదేశం కృషి చేస్తోంది. మేక్ ఇన్ ఇండియా, అద్భుత ఇంజనీరింగ్ సామర్థ్యాలకు భారత రైల్వే ఒక ఉదాహరణగా మారుతోంది. రైల్వేలో ఈ వేగం భారత పురోగతిని మరింత ఎత్తైన శిఖరాలకు చేర్చుతుందన్న నమ్మకం నాకుంది.**

**- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ**

- ప్రధానమంత్రి 2020 డిసెంబర్ 29వ తేదీన న్యూ భావుపూర్-న్యూ ఖుర్జా సెక్షన్ ను, ఈస్టర్న్ డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ కు ఆపరేషన్ కంట్రోల్ సెంటర్ ను ప్రారంభించారు.
- న్యూ భావుపూర్-న్యూ ఖుర్జా సెక్షన్ ప్రారంభమైన తర్వాత సరకు రవాణా రైళ్ల వేగం మూడు రెట్లు పెరిగింది. ఈ సెక్షన్ లో సరకు రవాణా రైళ్ల వేగం 90 కిలో మీటర్లు దాటింది.
- భారతదేశం ఇప్పుడు ఆధునిక రైళ్లను తయారుచేసి, ఎగుమతి చేస్తోంది. వారణాసి విద్యుత్ లోకోమోటివ్ లకు ప్రధాన నిర్మాణ కేంద్రంగా మారుతోంది. రాయబరేలిలో తయారవుతున్న రైల్ కోచ్ లు ఇప్పుడు విదేశాలకు ఎగుమతి అవుతున్నాయి.
- వెస్టర్న్ డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ లోని (డబ్ల్యుడిఎఫ్ సి) 306 కిలో మీటర్ల నిడివి గల రేవారి-మదర్ సెక్షన్ ను ప్రధాన మంత్రి 2021 జనవరి 7వ తేదీన జాతికి అంకితం చేశారు. 9 రాష్ట్రాల్లోని 133 రైల్వే స్టేషన్లు ఈ కారిడార్ లో ఉంటాయి.
- దేశంలో తొలి డబుల్ స్టాక్ లాంగ్ హాల్ కంటైనర్ రైలు హర్యానాలోని న్యూ అటేలి నుంచి రాజస్థాన్ లోని న్యూ కిషన్ గఢ్ మధ్య ప్రారంభించారు. రెండు వరసలుగా ఒకదానిపై ఒకటి కిలో మీటరున్నర పొడవు కంటైనర్లుండే ఈ గూడ్సు రైలు ఒక పెద్ద విజయం. ప్రపంచంలో ఇలాంటి సామర్థ్యం గల కొన్ని సరసన భారత్ కూడా స్థానం సంపాదించుకుంది.
- ప్రారంభంలో రెండు డెడికేటెడ్ సరకు రవాణా కారిడార్లకు మాత్రమే ప్రణాళిక సిద్ధం చేశారు. లూథియానా నుంచి దంకుని వరకు ఈస్టర్న్ డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ విస్తరించి ఉంటుంది. ఈ మార్గంలో బొగ్గు గనులు, థర్మల్ విద్యుత్ ప్లాంట్లు, పారిశ్రామిక నగరాలు ఉన్నాయి. దీనికి ఫీడర్ రూట్లు కూడా వేశారు. జవహర్ లాల్ నెహ్రూ పోర్ట్ ట్రస్ట్ నుంచి దాద్రి మధ్యన వెస్టర్న్ డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ విస్తరించి ఉంటుంది. ఈ మార్గంలోని ముంద్రా, కాండ్లా, పిపావవ్, దాద్రి, హజీరా పోర్టులకు ఫీడర్ రూట్ల ద్వారా సేవలందిస్తారు.
- ఈ రెండు సరకు రవాణా కారిడార్ల పరిధిలో ఢిల్లీ-ముంబై, అమృతసర్-కోల్ కతా పారిశ్రామిక కారిడార్లను అభివృద్ధి చేస్తారు. అలాగే నార్త్-సౌత్, ఈస్ట్-వెస్ట్ కారిడార్లకు కూడా ప్రణాళికలు రూపొందిస్తారు.
- గూడ్సు రైళ్లు సకాలంలో గమ్యం చేరినట్టయితే లాజిస్టిక్స్ నెట్ వర్క్ పై వ్యయాలు తగ్గుతాయి. మరింత మెరుగైన వాతావరణం ఏర్పడడంతో పాటు సరళతర వ్యాపారం సైతం పెరుగుతుంది. భారతదేశం పెట్టుబడులకు ఆకర్షణీయ గమ్యంగా మారి కొత్త స్వయం ఉపాధి అవకాశాలు కూడా ఏర్పడతాయి. పారిశ్రామిక రంగం, వ్యాపారవేత్తలు, రైతులు, వినియోగదారులు అందరూ ఈ ఫ్రైట్ కారిడార్ వల్ల ప్రయోజనం పొందుతారు.

రేవారి-న్యూ మాదర్ రైలు విభాగం ప్రారంభోత్సవంలో ప్రధాన మంత్రి ప్రసంగం కోసం ఈ క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేయండి

న్యూ భావూపూర్-న్యూ ఖుర్జా రైలు విభాగం ప్రారంభోత్సవంలో ప్రధాన మంత్రి ప్రసంగం కోసం ఈ క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేయండి

రైలు, కోచ్ ల తయారీ అంతా చెన్నైలోని ఇంటిగ్రేటెడ్ కోచ్ ఫ్యాక్టరీలో కేవలం 18 నెలల్లో పూర్తయింది. అతి తక్కువ వ్యయంతోనే అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రయాణికుల వసతులు, భద్రత కల్పించడం ద్వారా ప్రపంచ రైల్వే వ్యాపారంలో పెను మార్పు తీసుకురాగల సామర్థ్యం ఈ రైలుకుంది.

రైలు వేగం పెంచడానికి కొన్ని మౌలిక చర్యలు తీసుకోవడం తప్పనిసరి. మనిషి కాపలా లేని రైల్వే క్రాసింగ్ లు వాటిలో ప్రధానం. 2014 సంవత్సరంలో నరేంద్ర మోదీ సారథ్యంలో తొలి విడత ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టే నాటికి దేశంలో 8300కి పైగా మనిషి కాపలా లేని రైల్వే క్రాసింగ్ లున్నాయి. తరచు ప్రమాదాలకు అవి కారణం అయ్యేవి. బ్రాడ్ గేజ్ లైన్లలో మనిషి కాపలా లేని రైల్వే క్రాసింగ్ లను తొలగించడంతో ప్రమాదాల సంఖ్య కూడా గణనీయంగా తగ్గింది. ■



# జమ్ము, కశ్మీర్ లో పారిశ్రామిక ప్రగతికి ప్రోత్సాహం

**'అందరితో కలిసి, అందరి ప్రగతి'ని తారకమంత్రంగా భావించే కేంద్ర ప్రభుత్వం అనేక దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైన జమ్ము, కశ్మీర్ అభివృద్ధికి భారీస్థాయిలో ఊతమిచ్చింది. ఇందులో భాగంగా తొలిసారి జమ్ము, కశ్మీర్‌లో పారిశ్రామికాభివృద్ధిని సమితి స్థాయికి తీసుకెళ్లగల పథకానికి రూపమిచ్చింది. ప్రగతికి ద్వారాలు తెరిచేందుకు ఉద్దేశించిన ఈ పథకం కింద రాబోయే 15 ఏళ్లపాటు రూ. 28,400 కోట్లు వెచ్చించనుంది.**

- నిర్ణయం: జమ్ము, కశ్మీర్ పారిశ్రామికాభివృద్ధికి మొత్తం రూ. 28,400 కోట్ల వ్యయంతో రూపొందిన ప్రతిపాదనకు ఆమోదముద్ర పడింది. కాగా, వివిధ పథకాల కింద ఇప్పటిదాకా రూ. 112 కోట్ల మేర నిధులు పంపిణీ అయ్యాయి.
- ప్రయోజనాలు: నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం జమ్ముకశ్మీర్ ప్రగతి ద్వారాలను తెరిచింది. ప్రభుత్వ చొరవ ఫలితంగా వివిధ దేశీయ ఉత్పత్తుల తయారీకి ప్రోత్సాహం లభించడంతోపాటు వివిధ సేవల ప్రదానానికి వీలు కలుగుతుంది. తద్వారా జమ్ముకశ్మీర్ దిగుమతులపై ఆధారపడాల్సిన అవసరాన్ని తగ్గిస్తుంది. అంతేగాక ఎగుమతి సామర్థ్యాన్ని విస్తృతం చేస్తుంది. ఆ మేరకు పెద్ద/చిన్న 'ఎంఎస్ఎంఈ' యూనిట్ల కోసం కొత్త పథకం ఆకర్షణీయ రీతిలో రూపొందించబడింది.

*జమ్ము, కశ్మీర్ పారిశ్రామికాభివృద్ధి లక్ష్యంగా 2020-21 నుంచి 2036-37దాకా కొనసాగేలా ప్రతిపాదించిన ఈ పథకం ఆర్థిక వ్యయం రూ. 28,400 కోట్లు. కేంద్రపాలిత ప్రాంత ప్రగతిలో ఈ పథకం కింది విధంగా తోడ్పాటునిస్తుంది:*

- కొత్త పెట్టుబడులను ఆకర్షించడం, ద్వారా ప్రస్తుత పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను మెరుగు పరచడం. తద్వారా నైపుణ్యాభివృద్ధి, సుస్థిర ప్రగతికి ప్రాధాన్యం ఇవ్వడంతో ఉద్యోగ కల్పనకు నూతనోత్తేజం లభిస్తుంది.
- ఈ ప్రతిపాదిత పథకం ఊహించని రీతిలో పెట్టుబడులను ఆకర్షించగలదు. దీంతోపాటు సుమారు 4.5 లక్షల మందికి ప్రత్యక్ష/పరోక్ష ఉపాధి కల్పిస్తుంది. వ్యవసాయ, ఉద్యాన, పట్టు, మత్స్య, పశు సంవర్ధక, పాడి రంగాల





పారిశ్రామికీకరణతో ఉపాధి సృష్టికి తోడ్పాటు

- రూ. 50 కోట్ల దాకా పెట్టుబడిగల పరిశ్రమలకు ప్రోత్సాహకం పొందే అర్హత ఉంటుంది. ఇది గరిష్ఠంగా జోన్-'ఎ'లో రూ. 5 కోట్లు, జోన్-'బి'లో రూ. 7.5 కోట్లుగా ఉంటుంది.
- తయారీ, సేవా రంగాల్లో పెట్టుబడుల కోసం రూ. 500 కోట్ల దాకా రుణంపై గరిష్ఠంగా ఏడేళ్లపాటు మూలధన వడ్డీపై ఏటా 6 శాతం వంతున రాయితీ
- తయారీ, సేవా రంగాల వాస్తవ పెట్టుబడిలో అర్హతగల విలువపై పదేళ్లపాటు 300 శాతం జి.ఎస్.టి ఆధారిత ప్రోత్సాహకం లభిస్తుంది
- ప్రస్తుత పారిశ్రామిక సంస్థలన్నిటికీ నిర్వహణ మూలధనంపై గరిష్ఠంగా ఐదేళ్లపాటు ఏటా 5 శాతం వంతున రూ. కోటి గరిష్ఠ పరిమితితో వడ్డీ ప్రోత్సాహకం లభిస్తుంది
- అత్యంత ప్రాధాన్య పెట్టుబడి గమ్యంగా ఆవిర్భవించనున్న జమ్ము, కశ్మీర్ లో చేపట్టే ఈ చర్యల ద్వారా పారిశ్రామికాభివృద్ధికి తగిన వాతావరణాన్ని ప్రభుత్వం సృష్టిస్తుంది
- జమ్ము, కశ్మీర్ జాతీయ స్థాయిలో పోటీపడేలా చేయడమే ఈ పథకం లక్ష్యం ■

# విదేశాల్లోని భారతీయులు ఇప్పుడు బ్రాండ్ ఇండియాకు దూతలు



**విదేశాల్లోని భారతీయులు ప్రపంచవ్యాప్తంగా తమ సంస్కృతీ సంప్రదాయాల ద్వారా భారత్ కు ఒక పేరు తెచ్చిపెట్టారు. ఇప్పుడు వారు జన్మభూమి రుణం తీర్చుకోవాలని తహతహలాడుతున్నారు. అదే పట్టుదలతో వారు 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యాన్ని సాకారం చేసుకుంటూ 'బ్రాండ్ ఇండియా' కు దూతలవుతున్నారు.**

> "ఈరోజు యావత్ ప్రపంచానికీ భారతదేశం పట్ల ఇంతగా నమ్మకం ఉందంటే అందుకు కారణం విదేశాల్లో ఉన్న భారతీయులందరూ పోషించిన విశిష్ట పాత్రే. మీరు ఎక్కడికి వెళ్ళినా భారత్ ను, భారతీయతను మీ వెంట తీసుకు వెళ్లారు. భారతదేశం ఏనాడూ ప్రపంచం మీద ఏదీ బలవంతంగా రుద్దలేదు. కానీ ప్రపంచవ్యాప్తంగా ఉన్న మీరు భారతదేశం పట్ల వారిలో ఉత్సుకతను, ఆసక్తిని కలిగించారు."
>
> *ప్రవాసీ భారతీయ దివస్ -2021 సదస్సులో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ*



మిషిగన్ విశ్వవిద్యాలయంలో అమెరికన్‌లను ఉద్దేశించి ప్రసంగిస్తూ వివేకానందుడు ఇలా అన్నాడు: "ఈ శతాబ్దం మీది. కానీ 21వ శతాబ్దం మాత్రం కచ్చితంగా భారతదేశానిది." గత శతాబ్దంలో ఆయన మాటలు భవిష్యవాణిగా రుజువయ్యాయి. ఇప్పుడు భారత్ ఆ దిశలోనే క్రమంగా సాగుతోంది.

ఇప్పుడు భారత శక్తియుక్తుల్ని యావత్ ప్రపంచం గుర్తించింది. దేశం ఆర్థికశక్తిగా ఎదగటమే కాదు, మిలిటరీలోనూ మహాశక్తిగా గుర్తింపు పొందింది. ఐటి, అంతరిక్ష రంగాల్లో మహత్తర సాధన అనంతరం ఆరోగ్యరక్షణ రంగంలోనూ తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది.

ప్రభుత్వం ఆత్మనిర్భర్ పాకేజ్ రూపంలో రూ. 29.87

# ప్రవాస భారతీయ దినోత్సవం అంటే..

భారతదేశ అభివృద్ధిలో ప్రవాస భారతీయుల పాత్రను గుర్తు చేసుకునేందుకు ఏటా జనవరి 9న ప్రవాస భారతీయుల దినోత్సవం జరుపుతారు. 1915 లో ఇదేరోజున మహాత్మాగాంధీ దక్షిణాఫ్రికానుంచి భారతదేశానికి తిరిగి వచ్చినందున జనవరి 19న ప్రవాస భారతీయ దినోత్సవం పాటిస్తున్నారు. ఆయన స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించి భారతీయుల జీవితాలను శాశ్వతంగా మార్చారు. 2003 లో అప్పటి ప్రధాని వాజ్ పేయ్ ఈ దినోత్సవం పాటించటం ప్రారంభించారు. అప్పటినుంచి 2015 వరకు ఏటా జరుపుతున్నారు. ఆ తరువాత దీని విధానాన్ని మార్చి రెండేళ్ళకోసారి జరుపుతూ ఒక్కో విడత ఒక్కో అంశాన్ని ఎంచుకుంటున్నారు. ప్రవాస భారతీయుల్లో నిపుణులు, విధాన నిర్ణేతలు, భాగస్వాములుగా వీటిలో పాల్గొంటారు. 2021 లో జరిగిన ప్రవాస భారతీయుల దినోత్సవ సదస్సుకు అంశం "ఆత్మనిర్భర్ భారత్'' కు దోహదం చేయటం.

## ప్రవాస భారతీయులంటే ఎవరు

**1.87** కోట్ల ప్రవాస భారతీయులు

**విదేశాల్లో దాదాపు 3.21 కోట్ల మంది భారతీయులున్నారు. వీరు 190 దేశాల జనాభా కంటే ఎక్కువ**

- భారత సంతతి వ్యక్తులు (PIOs) అంటే భారతదేశంలో పుట్టిన, లేదా భారతీయుల వారసులై ఉండి విదేశీ పౌరసత్వం పొందినవారు.
- ఇంద్రానూయీ మొదలు సుందర్ పిచ్చాయ్ దాకా, సత్య నాదెళ్ళ మొదలు కల్పనా చావ్లా దాకా ప్రవాస భారతీయులు దేశానికి గర్వకారణంగా నిలిచారు.
- యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ) లో 34.20 లక్షల మంది భారతీయులున్నారు. వారు విదేశాల్లోని భారతీయులతో సంబంధాలకు కొత్త దిశానిర్దేశం చేస్తున్నారు.
- ప్రతి విదేశ పర్యటనలోనూ ప్రధాని ప్రవాస భారతీయులను కలుసుకోవటానికి ప్రయత్నించారు. న్యూ యార్క్ లోని మాడిసన్ స్క్వేర్ మొదలు సిడ్నీ లోని అల్ఫోన్స్ ఏరియా దాకా, సీషెల్స్ నుంచి మారిషస్ నుంచి షాంఘై దాకా ప్రతిచోటా ప్రధానికి ప్రవాస భారతీయులు ఎంతో ఉత్సాహంగా స్వాగతం పలికారు.
- భారత సంతతి వారిని, విదేశాల్లోని భారత పౌరులను కలిపి ఒకే ప్రతిపత్తి ఇవ్వాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని అంతా స్వాగతించారు.
- వీసా నిబంధనలు సడలించి ప్రక్రియను సరళతరం చేశారు.

లక్షల కోట్లు పెట్టుబడి పెట్టగా భారతదేశ ఆర్థిక వ్యవస్థ కోలుకుంటున్న తీరు V- ఆకారపు చిత్రపటంలా కనబడుతోంది. అటు యావత్ ప్రపంచం ఇంకా కొవిడ్-19 మీద పోరులోనే కొట్టుమిట్టాడుతూ ఉంది.

ఇలా ఉండగా పురోగతి కథలో ప్రవాస భారతీయుల పాత్ర ఎంతో ఉందని ప్రధాని 16వ ప్రవాస భారతీయుల దినోత్సవ సదస్సు-2021 సందర్భంగా వారినుద్దేశించి చేసిన ప్రసంగంలో విస్పష్టంగా చెప్పారు. 2021 ప్రవాస భారతీయుల దినోత్సవానికి "ఆత్మనిర్భర్ భారత్'' కు దోహదం చేయటం ప్రధానాంశంగా నిర్ణయించగా, ప్రధాని మాట్లాడుతూ, "భారతదేశం స్వయం సమృద్ధం అయ్యే దిశలో సాగుతుండగా బ్రాండ్ ఇండియా గుర్తింపును బలోపేతం చేయటంలో మీ పాత్ర కూడా చాలా కీలకం." అన్నారు. ఎవరైనా 'మేడ్ ఇన్ ఇండియా' ఉత్పత్తులు వాడుతూ ఉంటే చుట్టూ ఉన్నవాళ్లలో కూడా వాటిమీద నమ్మకం కలుగుతుంది. అది టీ కావచ్చు, జౌళి కావచ్చు, థెరపీ కావచ్చు. ప్రపంచానికే ఖాదీ ఒక ఆకర్షణగా మారుతోంది. దీనివలన భారత ఎగుమతుల పరిమాణం పెరగటమే కాదు, భారత దేశపు సుసంపన్నమైన వైవిధ్యాన్ని ప్రపంచానికి చాటుతుంది. 'ఆత్మ నిర్భర్ భారత్' కింద ప్రపంచంలోని అత్యంత నిరుపేదలకు అందుబాటు ధరలో నాణ్యమైన పరిష్కారాలు చూపినట్టవుతుంది.



### ప్రధాని ప్రసంగంలో ముఖ్యాంశాలు

- ప్రపంచాన్ని కుదిపేసిన కొవిడ్ నుంచి భారత్ నేర్చుకున్న పాఠాలు స్వయం సమృద్ధ భారత్ ప్రచారానికి స్ఫూర్తి అయ్యాయి.
- భారత్ లో ఉత్పత్తి అయిన వస్తువులు యావత్ ప్రపంచానికి పనికొస్తాయి. భారత సామర్థ్యాన్ని ఔషధ పరిశ్రమ చాటి చెప్పింది.
- భారత్ స్వయం సమృద్ధి యాత్రలో భాగంగా బ్రాండ్ ఇండియాను బలోపేతం చేయటంలో ప్రవాస భారతీయులపాత్ర కూడా అంతే ముఖ్యం.
- ఒకటి కాదు, రెండు 'మేడ్ ఇన్ ఇండియా' కరోనా టీకాలతో భారత్ మానవాళిని కాపాడటానికి సిద్ధమైంది.
- భారతదేశపు అంతరిక్ష కార్యక్రమం, టెక్నాలజీ అంకురసంస్థలు ప్రపంచంలోనే ముందువరుసలో ఉన్నాయి.

పైగా, సహాయం, అనుభవం, పెట్టుబడి, ప్రవాస భారతీయుల ప్రపంచ నెట్ వర్క్ వలన స్వయం సమృద్ధ భారత్ కలను సాకారం చేసుకోవచ్చు. అన్ని చర్యలూ తీసుకుంటూ ఉండగా వ్యాపారాన్ని సులభతరం చేయటం, అంతర్జాతీయ నవకల్పనలు, ప్రయాణాన్ని సులభతరం చేయటం వంటి సూచీలలో పైకి ఎగబాకుతూ ఫలితాలివ్వటం మొదలైంది. ఇది ప్రపంచ దేశాలన్నింటిలో నమ్మకాన్ని పెంచుతోంది. నాలుగు కొత్త కార్మిక నియమావళి, వ్యవసాయ సంస్కరణలు, మెరుగైన మౌలిక సదుపాయాలు కలిసి పెట్టుబడులకు మార్గం సుగమం చేసి స్వయం సమృద్ధ భారత్ కల సాకారం చేస్తాయి.

కానీ, భారత స్వయం సమృద్ధత వెనుక స్ఫూర్తి మాత్రం 'వంద చేతులతో ఆర్జించి వెయ్యి చేతులతో పంచుకోవటం'. లక్షలాది భారతీయుల శ్రమతో తయారయ్యే ఉత్పత్తులు, కనుక్కునే పరిష్కారాలు యావత్ ప్రపంచానికి లబ్ధి చేకూరుస్తాయి. వై2కె (Y2K) సమయంలో ప్రపంచాన్ని కలవరం నుంచి భారత్ కాపాడిన తీరును ఎవరూ మరచిపోరు. ఇప్పుడు భారత్ మళ్ళీ సవాళ్లను అవకాశంగా మార్చుకోవటానికి సిద్ధంగా ఉంది. ■

(Scan QR code for Prime Minister's full speech)

## విదేశాల్లో పేరు మోసిన భారత సంతతి



భారత సంతతి ప్రజలు రాజకీయాలు, టెక్నాలజీ, విద్య సహా అన్ని రంగాలలోనూ కీలక స్థానాల్లో ఉన్నారు. దాదాభాయ్ నౌరోజి యు.కె. పార్లమెంటులో మొదటి భారతీయ పార్లమెంటు సభ్యుడయ్యాడు. ఇప్పుడు కమలా హారిస్ అమెరికా ఉపాధ్యక్షురాలైంది. అలాగే సూరినామ్ అధ్యక్షుడు చంద్రికాప్రసాద్ సంతోషి కూడా భారత సంతతి వాడే. అలాగే మారిషస్ ప్రధాని ప్రవీంద్ర కుమార్ జగన్నాథ్ మూలాలు భారత్ లోనే ఉన్నాయి. బ్రిటన్ లో హోం శాఖా మంత్రి ప్రీతి పటేల్ కూడా భారత్ సంతతి వారే.

రాజకీయాలే కాదు, సుందర్ పిచాయ్, సత్య నాదెళ్ళ, ఇంద్రానూయీ, అజయ్ బంగా కూడా వివిధ రంగాలలో వారి అసాధారణ సాధనలతో భారత్ కు పేరు తెచ్చారు. విదేశాలలో ఉంటూ భారత్ పట్ల మెరుగైన అవగాహన పెంచుకోవటంలో చెప్పుకోదగిన కృషి చేసినవారికి ప్రభుత్వం ప్రవాసీ భారతీయ సమ్మాన్ పురస్కారం ఇస్తుంది.

ఈ ఏడాది ఈ పురస్కారం అందుకున్న 30 మందిలో న్యూజిలాండ్ మంత్రి ప్రియాంకా రాధాకృష్ణన్, ముఖేశ్ అఘి ఉన్నారు. భారతీయ సంస్కృతిని ప్రచారం చేసినందుకు ఆర్మేనియాకు చెందిన ఒక స్వచ్ఛంద సంస్థ, వైద్యరంగంలో సేవలందించినందుకు గాను అజర్ బైజాన్ కు చెందిన డాక్టర్ రజని చంద్ర డిమెల్లో కూడా ఈ అవార్డు అందుకున్నారు.


# సరిహద్దు గాంధీకి ఘన నివాళి

**ఆయన జాతిపిత మహాత్మా గాంధీకి అత్యంత సన్నిహితుడు. హిందూ ముస్లిం ఐక్యత కోసం శ్రమించిన యోధుడు. అహింసా సిద్ధాంతంపై సంపూర్ణమైన విశ్వాసంతో పని చేశారు. ఆయన జయంతి సందర్భంగా దేశం ఆయనకు ఘన నివాళి ఘటిస్తోంది.**

సాంకేతికంగా చూసినప్పుడు ఆయన పాకిస్థాన్ పౌరునిగా గుర్తింపు పొందారు. అయితే ఆయన మనః పూర్వకంగా మాత్రం హిందూస్థానీయే. భారతదేశం 1987లో ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ కు దేశ అత్యుత్తమ పౌర పురస్కారం భారత రత్న ప్రదానం చేసింది. ఆయన ఆ అవార్డుకు తగిన వ్యక్తి. స్వాతంత్ర్య సమరయోధునిగా, విద్యావేత్తగా, గాంధీ అనుచరునిగా, నేతగా, హిందూ ముస్లిం ఐక్యత కోసం కృషి చేసిన యోధునిగా ఆయన కీర్తి గడించారు. సమైక్య భారతదేశం కోసం శ్రమించారు. పాకిస్థాన్ ఏర్పాటును పూర్తిగా వ్యతిరేకించారు. పాకిస్థాన్ దేశ ఏర్పాటును కోరుతూ ముందుకొచ్చిన డిమాండుకు కాంగ్రెస్ అంగీకరించడంతో ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ తీవ్రంగా కలత చెందారు. ''మీరు మమ్మల్ని తోడేళ్ల బారిన పడేశారు'' అంటూ ఆయన ఆవేదన చెందారు.

''నేను నా చిన్నప్పుడు ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ జీ పాదాలను తాకి నమస్కారాలు తెలియజేశాను. అది నాకు దక్కిన అదృష్టమని, ఎంతో గౌరవంగా భావిస్తానని ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. శ్రీ ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ జీని తలుచుకోగానే ప్రధాని స్వరంలో ప్రేమ, గౌరవ మర్యాదలు తొణికిసలాడాయి. శ్రీ ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్, అస్ఫాఖ్ ఉల్లా ఖాన్, బేగం హజరత్ మహల్, వీర్ సహీద్ అబ్దుమల్ కరీం, దేశ మాజీ రాష్ట్రపతి శ్రీమాన్ ఎపిజె అబ్దుల్ కలాం.. వీరందరూ మన భారతీయులే'' అని ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు.

1929లో నిర్వహించిన కాంగ్రెస్ సమావేశంలో పాల్గొన్న తర్వాత శ్రీ గఫార్ ఖాన్ రెడ్ షర్ట్ ఉద్యమాన్ని (ఖుదాయ్ కిద్ మత్ గార్) ప్రారంభించారు. ఈ ఉద్యమం



జననం: ఫిబ్రవరి 6, 1890
మరణం : జనవరి 20, 1988

ద్వారా... అహింసా మార్గంలో పయనిస్తూ పష్తూన్ లలో స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని రగిలించారు. వారిలో రాజకీయ చైతన్యాన్ని రగిలించారు. గాంధీ భావాల పట్ల ఆకర్షితుడై ఆయన సన్నిహిత అనుచరునిగా మారారు. ఖుదాయ్ కిద్ మత్ గార్ ఉద్యమం కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచింది.

శ్రీ ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ ను కలుసుకున్న తర్వాత ఆయనతో మాట్లాడిన తర్వాత తనకు కలిగిన భావాలను వివరిస్తూ బ్రిటన్ పౌరుడు, సామాజిక కార్యకర్త శ్రీ మురియల్ లెస్టర్ ఒక ఉత్తరాన్ని గాంధీజీకి రాశారు. ప్రపంచవ్యాప్తంగా వున్న మహనీయులను తాను కలుసుకుంటున్నానని దానికి సంబంధించి చూసినప్పుడు శ్రీ ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ ను కలుసుకోవడం నా అదృష్టమంటూ ఆయన తన ఉత్తరంలో కొనియాడారు. ఆయన 'ఓల్డ్ టెస్టామెంట్ యువరాజని', 'న్యూ టెస్టామెంట్' తాలూకా భావాలు కూడా కొన్ని ఆయనలో వున్నాయని ఈ ఉత్తరంలో పేర్కొన్నారు. శ్రీ ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ ను తనకు పరిచయం చేసినందుకు మీకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని తన ఉత్తరం తెలిపారు. పాకిస్థాన్ దేశంలో తాము చేరమని తమకు పఖ్తూనిస్థాన్ కావాలని డిమాండ్ చేసిన శ్రీ అమీర్ చంద్ర బాంబ్వాల్ శ్రీ గఫార్ ఖాన్ ను సరిహద్దు గాంధీ అని మొదటిసారి పిలిచారు. శ్రీ అమీర్ చంద్ర బాంబ్వాల్ డిమాండ్ తోపాటు, దానికి సంబంధించి ఆయన సమర్పించిన ''బన్నూ'' తీర్మానాన్ని 1947లో బ్రిటీష్ వాళ్లు పక్కన పెట్టారు.

శ్రీ ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ అలీఘడ్ ముస్లిం విశ్వవిద్యాలయం నుంచి పట్టభద్రులయ్యారు. 1948 ఫిబ్రవరి 23న నిర్వహించిన పాకిస్థాన్ రాజ్యాంగ సభ మొదటి సమావేశంలో పాల్గొన్న ఆయన పాకిస్థాన్ పట్ల విధేయత కలిగి వుంటాననే ప్రమాణం చేశారు. ఆయన నేతృత్వంలో 1948 మే 8వ తేదీన పాకిస్థాన్ మొదటి జాతీయ ప్రతిపక్ష పార్టీ పాకిస్థాన్ ఆజాద్ పార్టీ ఏర్పాటయింది. మతసామరస్యత ఆదర్శాలతో అది ప్రారంభమైంది. 1984లో నోబెల్ శాంతి బహుమతి కోసం ఆయన పేరును నామినేట్ చేశారు.

కాంగ్రెస్ శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం కోసం ఆయన చివరిసారిగా 1985లో భారతదేశాన్ని సందర్శించారు. 1988లో పెషావర్ లో గృహ నిర్బంధంలో ఉన్నప్పుడు ఆయన మరణించారు. ఆఫ్ఘనిస్థాన్ లోని జలాలాబాద్ లో ఆయనను సమాధి చేశారు. భారతదేశం పట్ల అపరిమితమైన ప్రేమాభిమానాలు కలిగిన మహోన్నతమైన వ్యక్తి శ్రీ ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ కు భారతదేశం ఘన నివాళి ఘటిస్తోంది. ■

# సుస్థిర అభివృద్ధి సాధనే లక్ష్యంగా...

**వాడి పారేసిన టైర్లను ఉపయోగించి ఆకర్షణీయమైన, పర్యావరణ హిత, సుస్థిరమైన, మన్నికైన చెప్పులను తయారు చేస్తున్నారు. పలు విధానాల ద్వారా వృక్షాలను రక్షిస్తూ కాపాడుతున్నారు. ఉపాధి కల్పనలో, పర్యారవరణ రక్షణలో భారతీయుల నిబద్ధతకు ఇది నిదర్శనంగా నిలుస్తోంది.**

## చెత్త నుంచి నాణ్యమైన పాదరక్షల తయారీ






పూజా బదామికర్ ఐటీ నిపుణురాలు. ఇద్దరు సంప్రదాయ పాదరక్షల తయారీదారుల సాయం తీసుకొని, వాడి పడేసిన టైర్లను ఉపయోగించి ఆమె మొదలుపెట్టిన ప్రయాణం ఇప్పుడు లాభదాయక వ్యాపారంగా మారింది. ఒక బహుళజాతి కంపెనీలో చేస్తున్న ఉద్యోగాన్ని వదిలేసి ఆమె ఈ రంగంలోకి వచ్చారు. మొదటగా వాడిపడేసిన టైర్ల వ్యాపారానికి సంబంధించి పరిశోధన చేశారు. ఈ రంగంలో ఆమె చేసిన కృషికిగాను స్టార్టప్ ఇండియా ఔత్సాహిక మహిళా పారిశ్రామిక వేత్త అవార్డు సాధించారు. ఆమె తన వ్యాపారం ద్వారా పర్యావరణ సంరక్షణకు కృషి చేయడమే కాకుండా స్వావలంబన సాధనకు ఉదాహరణగా నిలిచారు. ఆమె ఇప్పుడు తన సంస్థ ద్వారా పర్యావరణ హిత పాదరక్షలను తయారు చేస్తున్నారు. వీటిని తయారు చేయడానికిగాను ఆమె వాడిపడేసిన టైర్లను వాడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏడాది వాడిపడేసిన టైర్లు 1 బిలియన్ దాకా వుంటున్నాయని ఆమె అంటున్నారు. స్థానికంగా నివసించే సంప్రదాయ చెప్పుల తయారీదారుల సహాయంతో రెండు మూడు రకాల ప్రోటోటైపులను తయారు చేశానని ఆ విధంగా నా ప్రయాణం మొదలైందని ఆమె అన్నారు. సాధారణంగా చెప్పుల తయారీలో సోల్ భాగం కోసం వర్జిన్ రబ్బర్ లేదా ప్లాస్టిక్ పదార్థాన్ని వాడతారు. వాటిస్థానంలో వాడిపడేసిన టైర్లను వాడుతున్నామని తద్వారా పర్యావరణానికి మేలు జరుగుతుందని ఆమె అన్నారు. ప్లాస్టిక్, వర్జిన్ రబ్బర్ తయారీ కోసం ఉపయోగించే నూనె, నీరు ఆదా అవుతాయని ఆమె అన్నారు. వ్యర్థ పదార్థాలను ఉపయోగించి నాణ్యమైన వస్తువులను తయారు చేసే విధానాన్ని అప్ సైక్లింగ్ అంటారు. ఇప్పుడు దీనికి ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పెరుగుతోంది. ఈ విధానం ద్వారా వ్యాపారవేత్త బదామికర్ విజయవంతమైన వ్యాపార మోడల్ ను తయారు చేశారు.

## వృక్షాలను కాపాడడం ద్వారా పర్యావరణ సంరక్షణ









వాతావరణంలో వస్తున్న దుష్పరిణామాలను ఎదుర్కోవడంలో భారతదేశం ముందంజలో వుంది. పారిస్ ఒప్పందం ప్రకారం తన ముందున్న లక్ష్యాలను చేరుకోవడానికి శక్తివంచన లేకుండా భారత్ కృషి చేస్తోంది. కేంద్ర ప్రభుత్వ అంచనాలకు తగినట్టుగా ప్రజలు కూడా పర్యావరణ పరిరక్షణలో భాగమవుతున్నారు. ఇందులో భాగంగా బెంగళూరు హుడ్డుగురు అనే స్వచ్ఛంద సేవా సంస్థ తమ ప్రాంతంలో చెట్లను రక్షించడానికి కృషి చేస్తోంది. ఈ సంస్థ సభ్యులు బెంగళూరు నగరంలో పర్యటిస్తూ చెట్ల నుంచి ఇనుప మొలల్ని తీసేస్తున్నారు. ఈ గ్రూపు సభ్యులు వారాంతంలో ఈ పని చేస్తున్నారు. చెట్లకు మొలల్ని దించడమనేది ఆ చెట్లకు హానికరం, అంతే కాదు పర్యావరణానికి ప్రమాదకరం. ఈ విధంగా చెట్లను కాపాడుతూ ఈ స్వచ్ఛంద సేవాసంస్థ సభ్యులు పర్యావరణానికి మేలు చేస్తున్నారు. ఈ గ్రూపుకు చెందిన కీర్తి జోషి తనకు జరిగిన ఓ ఘటనను వివరించారు. ఓ సారి ఆమె పాదంలోకి ఓ మొల గుచ్చుకుంది. దాని కారణంగా ఆమె కాలికి మూడు సార్లు ఆపరేషన్ చేయాల్సి వచ్చింది. కారణం ఆ మొల కారణంగా ఆమె పాదం విషపూరితమైంది. మానవదేహం విషపూరితమైనట్టే చెట్లకు కూడా ఇనుప మొలలు హాని చేస్తాయని ఆమె అంటారు. అందుకే తాము ఈ గ్రూపును ప్రారంభించి నగరమంతా తిరిగి చెట్లను పరిశీలించి వాటికి మొలలుంటే తీసేస్తున్నామని ఆమె తెలిపారు. ఓ సందర్భంలో ఒక చెట్టు నుంచి దాదాపు ఒక కిలో మొలల్ని తీసేశారు. వీరు చేస్తున్న కృషిని గమనించిన బెంగళూరు మునిసిపల్ కార్పొరేషన్ వీరికి అండగా నిలిచింది. చెట్లకు మొలల్ని కొట్టేవారిని శిక్షించాలని నిర్ణయం తీసుకుంది. ■

RNI No. :
DELTEL/2020/78829
February: 1-15, 2021

న్యూ ఇండియా
సమాచార్
పక్షపత్రిక

RNI Registered No. DELTEL/2020/78829, Delhi Postal License No DL (S)-1/3546/2020-22, WPP NO U (S)-94/2020-22, posting at BPC, Meghdoot Bhawan, New Delhi-110001 On 26-30 advance Fortnightly, (Publishing Date January 27, 2021, Pages-40)



# భారతదేశ గానకోకిల

భారతదేశ స్వాతంత్ర్య సమరయోధుల్లో ప్రముఖురాలు శ్రీమతి సరోజినీ నాయుడు. ఆమె కార్యకర్తగా, ఉత్తమ శ్రేణి కవిగా కీర్తి గడించారు. కవయిత్రిగా తాను చూపిన ప్రతిభ కారణంగా ఆమె గానకోకిల అనే బిరుదు సొంతం చేసుకున్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటి మహిళా గవర్నర్ గా నియమితులయ్యారు. ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్ర పూర్వరూపమైన ''యునైటెడ్ ప్రావిన్సెస్'' కు ఆమె గవర్నర్ గా సేవలందించారు.

**"స్వేచ్ఛ కోసం చేసే పోరాటంలో భయమనేది క్షమించరాని ద్రోహం, అత్యంత నిరాశ కలిగించే అంశం. అది క్షమించరాని పాపం''**

సరోజినీ నాయుడు



Editor: Kuldeep Singh Dhatwalia, Principal Director General, PIB, New Delhi

Published & Printed by: Satyendra Prakash, Director General, BOC on behalf of Bureau of Outreach and Communication

Published from Bureau of Outreach and Communication, 2nd Floor, Soochna Bhawan, New Delhi - 110003

Printed at Infinity Advertising services Pvt. Ltd. FBD-One Corporate Park, 10th Floor, New Delhi-Faridabad border, NH-1, Faridabad-121003 (Haryana)